సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
visit us @ https://www.suryaepaper.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గురువారం | 19 మార్చి 2026 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 150
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం

శ్రీ పరాభవ నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, ఫాల్గుణ మాసం శుక్ల పక్షం, అమావాస్య ఉ.7.06 శుద్ధ పాడ్యమి తె.5.47, ఉత్తరాభాద్ర తె.5.04 వర్జ్యం మ.2.58 నుంచి 4.32 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.14 నుంచి 11.01 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.42 వరకు

## రాజకీయాల్లో విరమణ
# ఉండదు

● పదవీ విరమణ చేసిన ఎంపీలు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలి ● దేవెగౌడ, పవార్ నుంచి కొత్తగా ఎన్నికైన ఎంపీలు పాఠాలు నేర్చుకోవాలి రాజ్యసభలో ప్రధాని మోదీ

రాజకీయాల్లో విరమణ అంటూ ఏమి ఉండదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. రాజ్యసభలో పదవీకాలం ముగిసిన సభ్యులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ప్రసంగించిన మోడీ, పదవీవిరమణ చేసిన సభ్యులు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.



6లో

## 2029లోనే
# అసెంబ్లీ ఎన్నికలు

● డ్రగ్స్ ఫ్రీ తెలంగాణే లక్ష్యం ● రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు వస్తాయన్న ఊహాగానాలకు సీఎం చెక్ పెట్టారు ● ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు ● రాహుల్, ప్రియాంక గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభృతులు

తెలంగాణ రాజకీయ భవిష్యత్తు మరియు రాష్ట్రంలో సంచలనం రేపుతున్న డ్రగ్స్ కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నిన్న ఢిల్లీ పర్యటనలో భాగంగా పార్లమెంట్ ఆవరణలో లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ని, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిశారు.



3లో


## ఉగాది శుభాకాంక్షలు



పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సూర్య ఉగాది శుభాకాంక్షలు,
-సూర్య యాజమాన్యం


## నవ్వులు పూయించిన ఖర్గే



● వీడ్కోలు సందర్భంగా పలువురు నేతలపై చమక్కులు ● దేవెగౌడపై ఖర్గే వ్యాఖ్యలు.. మోడీ నవ్వులు

రాజ్యసభలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. అనేక అంశాలపై అధికార, విపక్ష నేతల మధ్య వాడీవేడీ చర్చ జరిగే సభలో నేడు ఆహ్లాదకర వాతావరణం కనిపించింది. జేడీఎస్ అధినేత దేవెగౌడ సహా పలువురి సభ్యుల పదవీకాలం ముగియనుంది.

6లో

## సేవా స్ఫూర్తికి ఉగాది
# పురస్కార సత్కారం



● ఉగాది పర్వదినం సందర్భంగా ఈ రోజు అవార్డుల ప్రదానం ● పోలీసు, అగ్నిమాపక తదితర విభాగాలకు సేవా పతకాల వెల్లువ ● పోలీసు శాఖలోనే 495 మందికి వివిధ రకాల పతకాలు ప్రకటించిన ప్రభుత్వం ● అగ్నిమాపక, విజిలెన్స్, ఎస్పీఎఫ్ విభాగాల అధికారుల సేవలకు ప్రత్యేక గుర్తింపు

7లో

## రెండు రోజులు వడగండ్ల వానలు

● పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ● కామారెడ్డి, సిద్దిపేట, జనగాం జిల్లాలల్లో ఉరుములతో కూడిన మోస్తరు వర్ష సూచన!



7లో

ఎండలతో అల్లాడిపోతున్న తెలంగాణ ప్రజలకు ఒక్కసారిగా మారిన వాతావరణం కాస్త ఉపశమనాన్ని కలిగిస్తుంది. కానీ రైతులకు మాత్రం తీరని నష్టాలను తెచ్చిపెట్టింది. ఈ క్రమంలో వాతావరణ శాఖ మరో అలర్ట్ జారీ చేసింది. ఆకాశంలో కొనసాగుతున్న ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా రాబోయే మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ముఖ్యంగా కామారెడ్డి, సిద్దిపేట, జనగాం జిల్లాలో వడగండ్ల వాన కురిసే అవకాశం ఉన్నందున ఆ జిల్లాలకు అధికారులు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేశారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## రాజులు పోయినా, రాచరిక పోకడలు
# ఇంకా పోలేదు

● నియంత పోకడలతో బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోంది ● సమయం, సందర్భం లేకుండా నచ్చినట్లు మాట్లాడుతున్నారు ● సభా సాంప్రదాయాలను గౌరవించకపోడం తెలంగాణ సంస్కృతికి విరుద్ధం శాసనసభలో సిఎం రేవంత్ రెడ్డి నిప్పులు

రాజులు పోయినా, రాజ్యాలు పోయినా రాచరిక పోకడలు పోలేదని బీఆర్ఎస్ పార్టీ తీరుపై సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలతో మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతుందనుకున్నానని, కానీ వారు నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆక్షేపించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చపై ఆయన అసెంబ్లీలో సమాధానమిచ్చారు. విపక్ష నేత సమయం, సందర్భం లేకుండా నచ్చినట్లు మాట్లాడు తున్నారని మండిపడ్డారు.



3లో

## ప్రజా పాలనలో అర్హులైన
# అందరికీ ఇళ్లు ఇస్తాం

● శాసన మండలిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై చర్చ ● మంజూరు సమస్యలపై విపక్షాల ప్రశ్నలు ● 3,24,593 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామన్న మంత్రి పొంగులేటి

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు నిరంతర ప్రక్రియ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టంచేశారు. శాసన మండలిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, మంజూరు సమస్యలపై ఎమ్మెల్సీలు నవీన్ రెడ్డి, మధుసూధనాచారి ప్రశ్నలు అడిగారు. టాటా ఏస్ లాంటి కిరాయి వాహనం నడుపుకుంటే ఫోర్ వీల్స్ వాహనం కింద లెక్కేసి ఇందిరమ్మ పథకానికి అనర్హుడని చెబుతున్నారని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే బేస్‌మెంట్లు కట్టుకున్న ఇళ్లను అనుమతించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు ఎన్నికల హామీ కాదని, ప్రజా పాలనలో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటివరకు 3,24,593 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని మంత్రి తెలిపారు.



3లో

## అంతా ఇంతే!




5 రాష్ట్రాల ఎన్నికల కోసం 5 రుచుల ఉగాది పచ్చడి సార్ !

## రైతులకు
# ఉగాది కానుక

● రైతు భరోసాపై మంత్రి తుమ్మల వ్యాఖ్యలు ● ఈనెల 22న 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ ● నేడు సిద్ధిపేట జిల్లా నర్మెటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించనున్న సీఎం రేవంత్ : మంత్రి తుమ్మల

ఉగాది కానుకగా నేడు సిద్ధిపేట జిల్లా నర్మెటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబోతున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. ఈ ఫ్యాక్టరీని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశామని, నర్మటలో 3 రోజుల పాటు వ్యవసాయ ప్రదర్శన కూడా నిర్వహిస్తున్నామని ఈ ప్రదర్శనకు మంత్రులు, ప్రజా ప్రతినిధులందరి నీ ఆహ్వానించామన్నారు.





3లో

# టీ కాంగ్రెస్‌లో బీసీ వర్సెస్ రెడ్డి

● జగ్గారెడ్డికి పీసీసీ పదవిపై కాంగ్రెస్‌లో ధుమారం ● చిచ్చు రాజేసిన మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు

తెలంగాణ కాంగ్రెస్?లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి మాస్ లీడర్ అని ఆయనకు పీసీసీ ఇస్తే వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు సాధిస్తామంటూ మాస్ ఎలివేషన్స్ ఇచ్చారు. ఓ వైపు అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్న వేళ ప్రతిపక్షాల విమర్శలకు చెక్ పెట్టాల్సిన అధికార పార్టీలో, ఉన్నట్టుండి పీసీసీ మార్పు అంశం చర్చకు రావడం ఆసక్తిగా మారింది.



2లో

# ఓబీసీల సత్తా చాటుతాం

● రాజ్యాంగ బద్ధమైన హక్కులు కల్పించాలి ● ఓబీసీ సబ్ ప్లాన్ చట్టం తక్షణమే తీసుకురావాలి ● రాజకీయాలకు అతీతంగా హక్కుల సాధన కోసం సంఘటితం కావాలి : బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య




2లో

## అణగారిన వర్గాల
# ఆత్మగౌరవం కాంగ్రెస్

● గిరిజన ప్రాంతాల వనరులపై బీజేపీకి ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు ● ఏఐసీసీ ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సమావేశంలో మంత్రి సీతక్క

ఆదివాసీ ప్రాంతాల సహజ వనరులపై బీజేపీ కేంద్ర ప్రభుత్వం చూపుతున్న ఆసక్తి, ఆ ప్రాంతాల ప్రజల అభివృద్ధిపై మాత్రం కనిపించడం లేదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఖనిజ సంపద, అటవీ వనరుల పై ఉన్న శ్రద్ధ అక్కడి ఆదివాసీలపై లేదని మండిపడ్డారు. గ్రామ స్వయం పాలనకు కీలకమైన గ్రామ సభలను, పెసా చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం యథేచ్ఛగా ఉల్లంఘిస్తోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సభల అనుమతి లేకుండా అనేక ప్రాజెక్టులను అమలు చేయడం ద్వారా ఆదివాసీల హక్కులను హరిస్తోందని ఆమె ఆరోపించారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేశారు.



3లో

# టీ కాంగ్రెస్‌లో బీసీ వర్సెస్ రెడ్డి

● జగ్గారెడ్డికి పీసీసీ పదవిపై కాంగ్రెస్‌లో ధుమారం ● చిచ్చు రాజేసిన మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ కాంగ్రెస్?లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి మాస్ లీడర్ అని ఆయనకు పీసీసీ ఇస్తే వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు సాధిస్తామంటూ మాస్ ఎలివేషన్స్ ఇచ్చారు. ఓ వైపు అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్న వేళ ప్రతిపక్షాల విమర్శలకు చెక్ పెట్టాల్సిన అధికార పార్టీలో, ఉన్నట్టుండి పీసీసీ మార్పు అంశం చర్చకు రావడం ఆసక్తిగా మారింది. దాంతో ప్రస్తుత పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ పరిస్థితి ఏంటి? అంటూ బీసీ నేతలు కోమటిరెడ్డి వ్యాఖ్యలపై మండిపడుతున్నారు.

**బీసీ వర్సెస్ రెడ్డి**

మంత్రి కోమటిరెడ్డి కామెంట్స్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో రెడ్డి వర్సెస్ బీసీ అనే వివాదానికి తెరలేపినట్లైంది. ప్రస్తుతం బీసీ వర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్ పీసీసీగా కొనసాగుతున్న తరుణంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన జగ్గారెడ్డిని పీసీసీ చేయాలని అలా చేస్తే వంద సీట్లు సాధిస్తామని చిట్ చాట్ లో చెప్పడాన్ని బీసీ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్, కాంగ్రెస్ నేత ఈరవత్రి అనిల్ స్పందిస్తూ సొంత పార్టీపై కోమటిరెడ్డి వ్యాఖ్యలు దురదృష్టకరం అన్నారు. మంత్రి వ్యాఖ్యలు బీసీ నాయకత్వాన్ని కించపర్చడమేనని బీసీల పట్ల ఎందుకంత వివక్ష అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ నిన్ను మంత్రిని చేస్తే కీలకమైన హోదాలో ఉండి ఇలాంటి పిచ్చి పిచ్చి స్టేట్?మెంట్లు ఇస్తూ పార్టీ పరువు తీస్తున్నారని సొంత పార్టీ మద్దతుదారులే సోషల్ మీడియాలో విమర్శలు గుప్పిస్తున్నారు. గతంలో రేవంత్ రెడ్డిపైనే తీవ్ర ఆరోపణలు చేసిన కోమటిరెడ్డి ఇప్పుడు ఆయన కేబినెట్ లోనే ఉంటూ బీసీలను అవమానించేలా మాట్లాడుతున్నారని మండిపడుతున్నారు.

**హెచ్చరించినా అదే దారి:**

తాజా పరిణామాల నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజే పార్టీ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. సీఎల్పీ సమావేశంలో దిశానిర్దేశం చేస్తూ అనవసర వివాదాల జోలికి వెళ్లవద్దని, పార్టీ, ప్రభుత్వ పరమైన లైన్?లోనే అందరూ స్పందించాలని సూచించారు. అయినా మంత్రి కోమటిరెడ్డి మాత్రం జగ్గారెడ్డి విషయంలో చేసిన వ్యాఖ్యలు సొంత పార్టీలోనే చిచ్చురాజేసినట్లైంది.



**నా ఉద్దేశం అది కాదు : మంత్రి కోమటిరెడ్డి**

తన వ్యాఖ్యలు పార్టీలో వివాదానికి దారి తీస్తుండటంతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. మహేశ్ కుమార్ గౌడ్?పై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. మహేశ్ కుమార్ గౌడ్ సారథ్యంలోనే గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించామని చెప్పారు.

రంజాన్ వేడుకలకు జగ్గారెడ్డి ఏర్పాట్లు బాగున్నాయి.

అందుకే పీసీసీ చీఫ్ అయితే బాగుంటుందని మాత్రమే అన్నారు. ఇప్పుడున్న పీసీసీని తొలగించాలనేది ఉద్దేశం కాదు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.



# ఫోర్‌వీలర్ ఉంటే ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులా?

● పేదలకు వెసులుబాటు కల్పించేలా రూల్స్ మార్చండి ● విధాన మండలిలో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచన

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతోంది. అయితే ఈ సాహాయం నిజమైన అర్హులకు మాత్రమే అందాలనే లక్ష్యంతో క్షేత్రస్థాయిలో కఠిన నిబంధనలు విధించారు. ఇందులో భాగంగా ఫోర్ వీలర్ వాహనాలు కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అనర్హులుగా ప్రకటించారు. ఈ నిర్ణయంతో అద్దెకు, లోన్లపై ఫోర్ వీలర్ వాహనాలు తీసుకుని జీవనోపాధి కొనసాగిస్తున్న పేదలకు ఇదో పెద్ద శాపంగా మారింది. ఈ నేపథ్యంలో ఈ అ అంశంపై

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రాష్ట్ర ప్రభుత్వానికి కీలక సూచన చేశారు. బుధవారం మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో రెవెన్యూ, గృహ నిర్మాణ అండ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సభ్యులు ప్రశ్నలు అడుగుతున్న సమయంలో కలగజేసుకున్న గుత్తా సుఖేందర్.. 'ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇచ్చిన మార్గదర్శకాల్లో ఫోర్ వీలర్ ఉన్నవారు అర్హులు కాదని చెప్పారు. కానీ టాటా ఏస్ వంటి బండ్లను అద్దెకు, లోన్లపై తెచ్చుకుని నడుపుతూ జీవనం సాగిస్తుంటారు. అయితే ఇలాంటి వాహనాలు కలిగిన వారు ఇప్పటికే బేస్?మెంట్ల వరకు నిర్మాణాలు చేసుకున్నారు. వారిని మీరు అనుమతి ఇవ్వడం లేదు. దీంతో వారు ఏమి తోయని పరిస్థితులో ఉన్నారని అందువల్ల ఈ గైడ్ లైన్స్ లో కచ్చితంగా మార్పులు చేయాలన్నారు. అలాగే ఈ రెండో విడతలోనైనా ఎల్-2, ఎల్-3 ఉన్న వారిని ఎల్-1 లోకి తీసుకు వచ్చే ఏర్పాట్లు చేయాలన్నారు.

**ఫ్లెక్సిబిలిటీ ఇస్తాం: మంత్రి**

అనంతరం మంత్రి స్పందిస్తూ.. రాష్ట్రంలోని మారుమూల గిరిజన తండాలు, గూడాల్లో గతంలో ప్రారంభమై వివిధ స్థాయిలో ఆగిపోయిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తుంది. వివిధ నిర్మాణ దశల్లో ఉన్న ఇళ్లకు ఫ్లెక్సిబిలిటీ ఇచ్చి, లబ్ధిదారులకు అనుకూలంగా మార్పులు చేపడతామన్నారు. ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో రెండో విడత ఇళ్ల మంజూరు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్నాం. ఇప్పటికే మొదటి విడతలో ఇళ్ల మంజూరు జరగగా, మిగిలిన మూడు విడతలను కూడా దశలవారీగా పూర్తిచేస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మార్చి నాటికి సుమారు లక్ష ఇళ్లు పూర్తి కానున్నాయి. జూన్-జులై నాటికి మొదటి విడతలో మంజూరైన మూడు లక్షల ఇళ్లలో మెజారిటీ పూర్తి అవుతాయన్నారు.

# డ్రగ్ టెస్టుకు నేను సిద్ధమని చెప్పా.. మరి ఏమైందో

● మొయినాబాద్ డ్రగ్స్ పార్టీ కేసుపై కేటీఆర్ స్పందన

● రాజీనామా చేస్తానన్న మాటకు కట్టుబడి ఉన్నానని క్లారిటీ ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పైలట్ రోహిత్ రెడ్డి తప్పు చేసినందుకు పార్టీ చర్యలు తీసుకుందన్నారు. ఆయనకు షోకాజ్ నోటీసులు ఇచ్చామని తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. డ్రగ్ టెస్టులను నేను సిద్ధమని చెప్పానని మరి ఏమైందో అని ప్రశ్నించారు. బుధవారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన ఆయన మాజీ మంత్రి జీవన్ రెడ్డికి కాంగ్రెస్?లో అసంతృప్తి ఉన్నట్లుంది.ఆయన విషయంలో మేం ఎలాంటి చర్చలు చేయలేదన్నారు. ఎప్పుడు, ఎక్కడికి రావాలో కేసీఆర్ కు తెలుసని మమ్మల్నే తట్టుకోవట్లేదు.. ఇక వారికి కేసీఆర్ ఎందుకు అన్నారు.

**రాజీనామాకు కట్టుబడి ఉన్నా:** రూ.57 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చినట్లు భట్టి విక్రమార్క చెప్పారు. వడ్డీలేని రుణాలు ఇచ్చినట్లు ఉత్తర్వు చూపిస్తే రాజీనామా చేస్తానన్నాను. అందుకు నేను రాజీనామా చేయాలని సీతక్క అంటున్నారు. కానీ సీతక్క మాటల్లో అర్థం లేదన్నారు. సభను తప్పుదోవ పట్టించిన భట్టి రాజీనామా చేయాలా లేక నేను చేయాలా అని ప్రశ్నించారు. ఉత్తర్వులు చూపిస్తే రాజీనామాకు సిద్ధమన్న మాటకు కట్టుబడి ఉన్నానన్నారు. మూసీ, హ్యామ్ రోడ్లలో అవినీతిపై మా ప్రభుత్వం వచ్చాక విచారణ చేపడతామన్నారు. పార్టీ మారి.. ఆ పార్టీ తరపున పోటీ చేసినా పట్టించుకోవడం లేదన్నారు. నిషేధిత భూములపై మంత్రి పొంగులేటి ఎందుకు నోరు మెదపట్లేదని నిలదీశారు. కోటి ఎకరాలు నిషేధిత భూముల జాబితాలో ఉన్నాయి.

**అధికారులు ఎక్కువ మాట్లాడుతున్నారు:** మూసీ డీపీఆర్ విషయంలో మొత్తం ప్లేట్ మార్చారు. మంత్రుల కంటే అధికారులు ఎక్కువ మాట్లాడుతున్నారు. ఆరునూరైనా మూసీ ప్రాజెక్టు చేపడతామని అధికారి ఎలా చెబుతారు? అని ప్రశ్నించారు. మూసీ డీపీఆర్ ఉంటే సభలో ప్రవేశపెట్టాలని డీపీఆర్ ప్రవేశపెట్టకపోతే శ్రీధర్ బాబు సభా హక్కుల ఉల్లంఘన కింద ఫిర్యాదు చేస్తామన్నారు. ప్రభుత్వం నడుపుతున్న వారు మూర్ఖంగా వ్యవహరిస్తున్నారని ప్రణాళిక, డబ్బు లేకుండానే ఇండ్లు కూల్చేస్తున్నారని విమర్శించారు.





# కాంగ్రెస్ అరాచక పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నల్గొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సందర్శించారు. కాంగ్రెస్ గూండాల పాశవిక దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న బిజెపి కార్యకర్తలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ చందూరు మున్సిపాలిటీలో ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ నాయకులు, వారి అనుచరులతో కలిసి బిజెపి కార్యకర్తలపై హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఆరుగురు కార్యకర్తలకు తీవ్ర గాయాలవ్వగా, ప్రస్తుతం నలుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గతంలో చందూరు మున్సిపాలిటీలో బిజెపి తరపున పోటీ చేసిన కిరణ్‌పై రాజకీయ కక్షతో, స్థానిక ఎమ్మెల్యే ప్రోత్సాహంతోనే ఈ దాడులు జరిగాయి.

బాధితులకు కనీసం ఆసుపత్రిలో సరైన సమయానికి వైద్యం అందకుండా కూడా అడ్డుకోవడం దుర్మార్గం అని అన్నారు. ఇంత తీవ్రమైన ఘటన జరిగినా పోలీసులు నిందితులపై కఠిన సెక్షన్లు పెట్టకుండా సాధారణ కేసులు నమోదు చేసి సరిపెట్టారు. పైగా బాధితులైన బిజెపి కార్యకర్తలపైనే కౌంటర్ కేసులు పెట్టడం పోలీసు వ్యవస్థ కాంగ్రెస్ కనుసన్నల్లో నడుస్తుందనడానికి నిదర్శనం అని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనుమరుగై గూండారాజ్యం నడుస్తోంది. పెద్దపల్లి, మంచిర్యాల, నల్గొండ వంటి అనేక ప్రాంతాల్లో పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తూ బిజెపి నాయకులను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు.

మున్సిపల్ ఎన్నికల సమయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డిపై ఒక డీఎస్పీ చేయి చేసుకోవడం అత్యంత దారుణం అని అన్నారు.

కాంగ్రెస్ నాయకులు భూ ఆక్రమణలు, డ్రగ్స్, లిక్కర్ మరియు బెల్ట్ షాపుల దందాలను యథేచ్ఛగా నడిపిస్తున్నారు. పవిత్రమైన వైద్య వృత్తిలో ఉన్న డాక్టర్లు కాంగ్రెస్ నాయకుల ఒత్తిళ్లకు భయపడొద్దు. బాధితులకు సరైన వైద్యం అందించాలని కోరుతున్నాం. అలాగే ప్రజలు కూడా కాంగ్రెస్ అరాచకాలకు రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. బిజెపి కార్యకర్తలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు, పార్టీ మీకు పూర్తి అండగా నిలుస్తుంది. కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడితే ప్రతిఘటన తప్పదని హెచ్చరిస్తున్నాం. దోషులకు శిక్ష పడి, వారు జైలుకు వెళ్లే వరకు విశ్రమించే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ నాయకుల అరాచకాలను గమనిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు వారికి తగిన బుద్ధి చెబుతారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి విజయం ఖాయమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.



# వరల్డ్ చిల్డ్రన్స్ సేవలు అభినందనీయం

● చిన్నపిల్లల కోసం తెలంగాణ సారస్వత పరిషత్ పనిచేస్తుంది ● చిన్న పిల్లల కోసం చిల్డ్రన్స్ వరల్డ్ చేసి సేవలందించడం ప్రశంసనీయం ● చిల్డ్రన్స్ వరల్డ్ అధినేత మక్కపాటి చంద్రశేఖర రావు భేష్ ● భాను ప్రకాష్ పనితీరు అభినందనీయం

● తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ సరస్వత పరిషత్ కనుగుణంగా చిల్డ్రన్స్ వరల్డ్ చేస్తుందని, అభినందనీయం అని తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి విడుదల చేశారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల బాలికల్లో సామాజిక స్వరూపం పొందించేందుకు చిల్డ్రన్స్ చేస్తున్న అభివృద్ధి ఎంతగానో సమాజానికి ఉపయోగకరం అని అన్నారు. చాలా కష్టమైన పరిస్థితిలో ఉన్నామని, యుద్ధాలు చేసే పరిస్థితుల్లో ఉండడం చాలా బాధాకరం అని ఆయన అన్నారు. పిల్లలకు కోసం చిల్డ్రన్స్ వరల్డ్ చేస్తున్న సేవలు ఎంతో ఉపయోగకరం అని ప్రశంసించారు. శాంతా బయోటిక్స్ అధినేత వరప్రసాద్ రెడ్డి ఏడాదికి ఐదు లక్షల అందిస్తున్నారని అన్నారు. సమాజాన్ని బాగు చేసే శక్తి ఒక్క టీచర్ లోనే ఉంది చాలా మంచి పని చేస్తున్నారు అనేకమంది మీ సంకల్పానికి తోడుగా ఉంటారని నా అభిప్రాయం అని అన్నారు. తాను సైతం పట్టుదలతో చిల్డ్రన్స్ వరల్డ్ చేపట్టే కార్యక్రమానికి సూచనలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా చిల్డ్రన్స్ వరల్డ్ ప్రత్యేక సంచికను విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు. చిల్డ్రన్స్ వరల్డ్ సంస్థ విద్యార్థి, విద్యార్థినుల కోసం, వారిలోని ప్రతిభను వెలికి తీసి భావిలో భారతావని కీర్తి ప్రతిష్టలను ఇనుమడించేలా కృషి చేస్తుందని రాజధాని పబ్లిక్ స్కూల్ అధినేత, చిల్డ్రన్స్ వరల్డ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మక్కపాటి చంద్రశేఖర్ రావు సేవలను అభినందించారు. ముందుగా చిల్డ్రన్స్ వరల్డ్ జనరల్ సెక్రటరీ, మ్యాగజైన్ చీఫ్ ఎడిటర్ పి యన్ భాను ప్రకాష్ మాట్లాడుతూ ఈ ప్రత్యేక సంచికను తెలంగాణా సారస్వత పరిషత్ అధ్యక్షులు, తెలుగు విశ్వవిద్యాలయం మాజీ కులపతి, సాహితీవేత్త, కవి, పరిశోధకులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి చేతులమీదుగా విడుదల చేయడం చాలా ముదావహమని, వారి ఆశీస్సులు, ప్రోత్సాహం ఇటువంటి సంచికకు చాలా అవసరం అని తెలియజేసారు.



ఈ కార్యక్రమంలో చిల్డ్రన్స్ వరల్డ్ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్ హర్షవర్ధన్, బి హెచ్ ఇ యల్ విశ్రాంత పబ్లిక్ రిలేషన్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్ చక్రపాణి, రాజధాని రెసిడెన్షి యల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఐ. దీపిక, వైస్ ప్రిన్సిపాల్ కే వెంకటేశ్వర రావు మాట్లాడారు. ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు విద్య వెంకట్, చంద్రమోహన్, రవి అనుపాలా తదితరులు పాల్గొన్నారు. చివరగా తెలంగాణా సారస్వత పరిషత్ కార్యదర్శి డాక్టర్ జుర్రు చెన్నయ్య మాట్లాడుతూ ఈ సంచికలో పెద్దవాళ్ళ ఆర్టికల్స్ తో బాటు పిల్లల రచనలు, చిత్రాలు ఉండడము వారిని రచనా వ్యాసంగం వైపుకు, చదివి విషయాలు గ్రహించడానికి దోహద పడుతుందని చిల్డ్రన్స్ వరల్డ్ సంస్థను కొనియాడారు.

# ప్రణాళికలు విడుదలయ్యాయి.. రెగ్యులేటరీ జోన్లను గుర్తిస్తాం



● వర్షాకాలంలో వరదల నివారణకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు ● అందుకు అనుగుణంగా నోడల్ ఏజెన్సీ ఏర్పాటు


● నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వర్షాకాలంలో సంభవించే వరదల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నదని.. అందుకు అనుగుణంగా ప్రత్యేకించి నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ అభివృద్ధి సంస్థలో కేంద్ర జలవనరుల సంఘం, కృష్ణా, గోదావరి బేసిన్ ఆర్గనైజేషన్‌ల ఆధ్వర్యంలో వరద మైదానాల జోనింగ్‌పై ప్రాంతీయ స్థాయి శిక్షణా శిబిరం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న మంత్రి మాట్లాడారు. ఆధునిక పరిజ్ఞానంతో వరదల వల్ల సంభవిస్తున్న విపత్తులను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలకు ఉపక్రమించిందని వెల్లడించారు. ప్రకృతి వైపరీత్యాలతోపాటు మానవ తప్పిదాలతోటే తరచూ వరద విపత్తులు సంభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2024 సెప్టెంబర్‌లో సంభవించిన వరదల ఉధృతికి రాష్ట్రంలో భారీ ఎత్తున నష్టం సంభవించిందని పేర్కొన్నారు. కిందటేడాది మున్నేరు ఉప్పొంగడంతో ఖమ్మం పట్టణంలోని పలు కాలనీలు అతలాకుతలం కావడంతోపాటు పెద్దఎత్తున పంటపొలాలు నేలమట్టం అయి పశుపక్షాదులు విగత జీవులుగా మారిన అంశాన్ని గుర్తు చేశారు. ఆ వరదల విపత్తుకు 29 మంది మృత్యువాత పడ్డారని.. రూ.5,438 కోట్ల నష్టం వాటిల్లడంతోపాటు 20 లక్షల ఎకరాల్లో పంట నీటిమట్టం పాలు అయిందని వివరించారు. వరదల ప్రభావం29 జిల్లాలపై పడిందని.. చెరువులు, కుంటలు పొంగి పొర్లడంతోపాటు కట్టలు తెగి పడడంతో పంటలతోపాటు వేలాది కిలోమీటర్ల దూరం రహదారులు ఘోరంగా దెబ్బతిన్నాయన్నారు. ఈ తరహా విపత్తుల నివారణకు శాస్త్రవేత్తలు ఏఐ, జీఐఎస్ వంటి ఆధునిక పరిజ్ఞానంతో సురక్షిత మార్గాలు అన్వేషించాలని కోరారు.

మూసీ భాగ్యనగరానికి జీవనాడి

మూసీనది భాగ్యనగరానికి జీవనాడి అని.. అటువంటి మూసీ నదిని సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించడం అభినందనీయమని మంత్రి ఉత్తమ్ కొనియాడారు. సీడబ్ల్యూసీ సూచించిన విధంగా ప్రొటెక్టెడ్ జోన్, రెగ్యులేటరీ జోన్, వార్నింగ్ జోన్‌గా విభజించి అమలు చేస్తామని తెలిపారు. ఫ్లడ్ ప్లెయిన్ జోనింగ్ అభివృద్ధికి వ్యతిరేకం కాదని, సుస్థిర అభివృద్ధికి మార్గమని అన్నారు. మూసీ రివర్ రీజువెనేషన్ ప్రాజెక్ట్ దేశంలోనే అతిపెద్ద పట్టణ నది పునరుద్ధరణ ప్రాజెక్టులలో ఒకటని మంత్రి పేర్కొన్నారు. ఈ నెల 13న ఫేజ్-1 ప్రణాళికలు విడుదలయ్యాయని.. ఇందులో సీడబ్ల్యూసీ మార్గదర్శకాలను పూర్తిగా అమలు చేసి, మూసీ నది పరిధిలో ప్రొటెక్టెడ్, రెగ్యులేటరీ జోన్‌లను గుర్తిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో కృష్ణా, గోదావరి నదులు ముఖ్య భూమిక పోషిస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు.

ఈ సమావేశంలో కేంద్ర జలసంఘం ప్రతినిధి మాధురియా, కేఆర్ఎంబీ చైర్మన్ బీపీ పాండే, జీఆర్ఎంబీ చైర్మన్ బిస్వాస్, పోలవరం ప్రాజెక్ట్ మెంబర్ సెక్రెటరీ యం.రఘురాంతోపాటు ప్రకృతి విపత్తుల నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.




## దేశంలో పెండింగ్ కేసుల సమస్య

# ఆందోళనకరం

సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ డా. అభిషేక్ సింఘ్వీ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మన దేశంలో పెండింగ్ కేసుల సమస్య ఆందోళన కలిగిస్తోందని సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ డా. అభిషేక్ సింగ్వీ అన్నారు. యాక్సెస్, బ్యాక్‌లాగ్, ఖర్చు, ఆలస్యం వంటి సమస్యలను పరిష్కరించాలంటే న్యాయమూర్తుల ఖాళీల భర్తీ, మధ్యవర్తిత్వ వ్యవస్థ బలోపేతం, గ్రామ న్యాయాలయాల పునరుద్ధరణ అవసరమని తెలిపారు. బుధవారం ఓ.పి. జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ, నేషనల్ లా యూనివర్సిటీ సంయుక్తంగా హైదరాబాద్‌లో "డెలివరింగ్ జస్టిస్ ఇన్ టైమ్ - గ్లోబల్ ప్రాక్టీసెస్ అండ్ ఇండియన్ ఎక్స్‌పీరియెన్సెస్" పేరిట సదస్సు నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భారత అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి కూడా ముఖ్య అతిథిగా విచ్చేశారు. ప్లీ బార్గెనింగ్‌కు జాతీయ స్థాయిలో స్పష్టమైన ప్రోటోకాల్ అవసరమని, ఇది న్యాయ వ్యవస్థలో పారదర్శకత, సమర్థతను పెంచుతుందని అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి అన్నారు. దేశంలో న్యాయ వ్యవస్థ పనితీరును అంచనా వేసేందుకు "లీగల్ హెల్త్ ఇండెక్స్" రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఈ సూచిక ద్వారా న్యాయం అందుబాటు, ప్రక్రియల సరళత, వనరుల వినియోగం వంటి అంశాలను విశ్లేషించవచ్చన్నారు. ఈ బాధ్యతను న్యాయ విశ్వవిద్యాలయాలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ డా. అభిషేక్ సింగ్వీ మాట్లాడుతూ దేశంలో 5 కోట్లకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థ మార్పుకు టెక్నాలజీ వినియోగం, ప్రక్రియల సంస్కరణలు, ప్లీ బార్గెనింగ్ విస్తరణ వంటి చర్యలు కీలకమని వివరించారు. నేషనల్ లా యూనివర్సిటీ ఢిల్లీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్. బజ్‌పాయి మాట్లాడుతూ వేగం మాత్రమే న్యాయం కాదని, పారదర్శకత, నిష్పాక్షికతకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.ఈ సదస్సులో న్యాయ సంస్కరణలు, డిజిటల్ కోర్టులు, టెక్నాలజీ వినియోగం, ప్లీ బార్గెనింగ్ అంశాలపై పలు సెషన్లు నిర్వహించగా, న్యాయ నిపుణులు, అకాడమిక్ వర్గాలు పాల్గొన్నారు.

# 317 జీవోపై సమస్యలు పరిష్కరిస్తాం

శాసనసభలో మహేశ్వర్ రెడ్డికి మంత్రి పొన్నం సమాధానం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : శాసనసభలో బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటుగా స్పందించారు. 317 జీవోపై ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రభుత్వం పరిష్కరించడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. 317 అంశంపై మాట్లాడుతూ, ఇప్పటికే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించామని, స్థానికత విషయంలో కోర్టు ఆదేశాలు, రాష్ట్రపతి ఉత్తర్వులు అమల్లో ఉన్నాయని తెలిపారు.

ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే చైర్మన్ దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలోని సబ్ కమిటీ ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించిన మంత్రి, తెలంగాణకు కేంద్రం ఏం ఇస్తోందని ప్రశ్నించారు.

"తెలంగాణకు న్యాయం చేస్తారా లేదా చెప్పాలి" అని డిమాండ్ చేశారు. బీజేపీ తీరు "కోడి గుడ్డు మీద వెంట్రుకలు లెక్కపెట్టినట్టు ఉంది" అని విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా కేంద్రం తెలంగాణ పట్ల వివక్ష చూపుతోందని ఆరోపించిన మంత్రి, రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ రాష్ట్రానికి ఏమి సాధించలేదని అన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలకు అనుమతులు ఇవ్వడంలో కేంద్రం నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నదని ప్రశ్నించారు.

విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించిన నిధులు నిలిపివేయడం ద్వారా కేంద్రం రాష్ట్రానికి అన్యాయం చేస్తోందని పేర్కొన్నారు. "మేము భారతదేశంలో అంతర్భాగం కాదా.. తెలంగాణకు నిధులు ఎందుకు కేటాయించరు" అని ప్రశ్నించారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉంచారని, బీజేపీ నేతలు ఢిల్లీ వెళ్లి ఆమోదం తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం మహేశ్వర్ రెడ్డి పోరాడితే నిర్మల్ ప్రజలు కూడా సంతోషిస్తారని వ్యాఖ్యానించారు.

తెలంగాణకు కేంద్రం నుంచి ప్రత్యేకంగా ఏమైనా నిధులు తెచ్చారా అని ప్రశ్నించిన మంత్రి, రాష్ట్ర హక్కుల సాధనలో కేంద్రం సహకరించాలని కోరారు.

# ఓబీసీల సత్తా చాటుతాం

● రాజ్యాంగ బద్ధమైన హక్కులు కల్పించాలి

● ఓబీసీ సబ్ ప్లాన్ చట్టం తక్షణమే తీసుకురావాలి

● రాజకీయాలకు అతీతంగా హక్కుల సాధన కోసం సంఘటితం కావాలి : బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఓబీసీ వర్గాల రాజ్యాంగబద్ధ హక్కుల సాధన కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా సమష్టిగా పోరాడాలని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఢిల్లీలోని ఏపీ భవన్ గురజాడ హాల్‌లో మంగళవారం నిర్వహించిన జాతీయ స్థాయి ఓబీసీ సెమినార్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ అధ్యక్షత వహించారు.

**మండల్ సిఫారసుల పూర్తి అమలు అవసరం**

కేంద్ర ప్రభుత్వం మండల్ కమిషన్ సిఫారసులను దశలవారీగా పూర్తిగా అమలు చేయాలని ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఓబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. దేశవ్యాప్తంగా ఓబీసీ వర్గాల సామాజిక, ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు సబ్ ప్లాన్ చట్టం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.

**బీసీ గర్జనతో డిమాండ్ల సాధన**

మే నెలలో విజయవాడ, హైదరాబాద్ నగరాల్లో లక్షలాది మందితో 'బీసీ గర్జన' నిర్వహించి ఓబీసీ హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత బలపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రధాని మోదీతో పాటు కేంద్ర మంత్రులను ఆహ్వానించి, చట్టసభలు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, జాతీయ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ వంటి డిమాండ్లను సాధిస్తామని స్పష్టం చేశారు.

**ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి**

ఓబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు లేకపోవడం అన్యాయం అని పేర్కొన్నారు. ఆదాయ పరిమితిని రూ.8 లక్షల నుండి రూ.24 లక్షలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ అంశాలపై పార్లమెంట్‌లో తీర్మానం ప్రవేశపెట్టనున్నట్లు ఎంపీ బీద మస్తాన్ రావు యాదవ్ తెలిపారు. ఎంఎస్ఎంఈ రంగంలో ఓబీసీలకు మరింత అవకాశాలు కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సుజాన్ సింగ్, సుబ్బారావు మధువన్, కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రీయం
తెలంగాణ

# రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది శుభాకాంక్షలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నేటి నుంచి శ్రీ పరాభవ నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానుంది. కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కొత్త ఏడాదిలో కాలం కలిసి రావాలని, సమృద్ధిగా వానలు కురిసి, పాడి పంటలతో రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ముఖ్యమంత్రి అభిలషించారు. గత సంవత్సరం ఉగాది పండుగ రోజున రాష్ట్రంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించామని సీఎం గుర్తు చేశారు. ఈ ఏడాదిలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా అందరూ ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని సీఎం అన్నారు.

## తెలంగాణ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

### టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : శ్రీ పరాభవ నామ సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మీయ పండుగ అయిన ఉగాది ప్రతి ఇంటా ఆనందం, ఆయురారోగ్యం, ఐశ్వర్యాలు నింపాలని ఆకాంక్షించారు. ఉగాది కొత్త ఆరంభాలకు ప్రతీక అని పేర్కొన్న ఆయన, ప్రతి కుటుంబం సుఖశాంతులతో అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరుకున్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని, ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రుల సమిష్టి నాయకత్వంలో ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు ప్రతి వర్గానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రైతులు, మహిళలు, యువతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ వారి జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఉగాది పండుగ మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబమని, సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప సందర్భంగా అభివర్ణించారు.

ఈ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ కొత్త లక్ష్యాలతో ముందుకు సాగి విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, ప్రజల సహకారంతో తెలంగాణను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటా సంతోషాలు నిండాలని కోరుతూ మరోసారి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# 2029లోనే అసెంబ్లీ ఎన్నికలు

- డ్రగ్స్ ఫ్రీ తెలంగాణే లక్ష్యం..
- ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- రాహుల్, ప్రియాంక గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభృతులు
- రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు వస్తాయన్న ఊహాగానాలకు సీఎం చెక్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాజకీయ భవిష్యత్తు మరియు రాష్ట్రంలో సంచలనం రేపుతున్న డ్రగ్స్ కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నిన్న ఢిల్లీ పర్యటనలో భాగంగా పార్లమెంట్ ఆవరణలో లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, సురేష్ షెట్కర్, రఘురాం రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, తదితరులు. హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేస్తూ పలు ఆసక్తికర అంశాలను పంచుకున్నారు. రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు వస్తాయన్న ఊహాగానాలకు సీఎం చెక్ పెట్టారు. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే 2028లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం కనిపించడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. జాతీయ స్థాయి పరిణామాలు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో 2029లోనే ఎన్నికలు జరిగే సూచనలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

**మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై సీరియస్..**

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి అత్యంత కఠినంగా స్పందించారు.

ఈ కేసు తీవ్రత దృష్ట్యా ఇప్పటికే 9 మంది అధికారులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశామని తెలిపారు. "ఈ కేసులో ఏలూరు ఎంపీ (పుట్టా మహేష్ కుమార్) పట్టుబడ్డారు. ఆయన స్టేషన్ బెయిల్ మీద బయట తిరుగుతున్నారు. ఇందులో మా ప్రభుత్వ ప్రమేయం ఏమీ లేదు, చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని స్పష్టం చేశారు.



**డ్రగ్స్ ఫ్రీ తెలంగాణే లక్ష్యం..**

"తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చడమే మా ప్రభుత్వ లక్ష్యం. డ్రగ్స్ విషయంలో ఎంతటి వారైనా సరే, ఉక్కుపాదంతో అణిచివేస్తాం. ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు" అని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలోని లోపాలను సరిదిద్దుతూ, వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు.

# మహిళా సాధికారతకు బలమైన పునాది

### ఆర్టీసీ సేవల విస్తరణతో సాధ్యం : మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి రాష్ట్రంలో ఆర్టీసీ సేవలను బలోపేతం చేస్తూ మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన ఆర్టీసీ అభివృద్ధి, మహిళలకు ఉచిత ప్రయాణం అమలు తదితర అంశాలపై వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రభుత్వం ప్రారంభించిన 48 గంటల్లోనే అమలు చేశామని మంత్రి పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఆర్టీసీ ఆక్యుపెన్సీ 69 శాతం నుంచి 98 శాతానికి పెరిగిందని, మహిళల ప్రయాణం గణనీయంగా పెరిగిందని చెప్పారు. ఉద్యోగాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లే మహిళలకు ఇది ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతోందన్నారు. మహిళల ఉచిత ప్రయాణంపై కొంతమంది సోషల్ మీడియాలో విమర్శలు చేస్తూ మహిళలను అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆర్టీసీ అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు చర్యలు తీసుకుందని పేర్కొంటూ, గతంలో ఉన్న సీఎస్ఎస్ బకాయిలను ?664 కోట్ల నుంచి ?300 కోట్లకు తగ్గించామని తెలిపారు. అలాగే ?1350 కోట్ల పీఎఫ్ బకాయిలను ?600 కోట్లకు తగ్గించామని చెప్పారు. బస్ స్టేషన్లలో మౌలిక వసతుల కోసం ?100 కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం, పెద్దపల్లి ప్రాంతాల్లో కొత్త బస్ డిపోలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత పదేళ్లలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం 3038 ఉద్యోగాలను భర్తీ చేస్తోందన్నారు. అదనంగా 2708 కొత్త బస్సులు కొనుగోలు చేసి కొత్త రూట్లను ప్రారంభించామని చెప్పారు. మహిళా సంఘాలకు ఆదాయం కల్పించే దిశగా 600 బస్సులకు మహిళలను యజమానులుగా మార్చి నెలకు ?70 వేల ఆదాయం అందేలా చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం 1132 కారుణ్య నియామకాలు చేపట్టడంతో పాటు, తార్నాకలో ?17 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని అభివృద్ధి చేశామని చెప్పారు. యూపీఐ సాయంతో ఆర్టీసీ కార్మికులకు 1 కోటి ప్రమాద బీమా కల్పిస్తున్నామని తెలిపారు. వివిధ కారణాల వల్ల ఉద్యోగాలు



కోల్పోయిన వారిలో 250 మందిని తిరిగి నియమించామని పేర్కొన్నారు. ప్రతి రోజు సుమారు 60 లక్షల మంది ప్రయాణికులను ఆర్టీసీ గమ్యస్థానాలకు చేర్చుతోందని మంత్రి తెలిపారు. డ్రైవర్లు, కండక్టర్ల కృషి ప్రశంసనీయం అని సభ అభినందించాలని కోరారు. ఆర్టీసీని లాభాల బాటలోకి తీసుకువచ్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని, మహిళా సాధికారతతో పాటు ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# ప్రచార ఆర్భాటాలు చేసే ప్రభుత్వం మాది కాదు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ శాసనసభలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. మూసీ ప్రాజెక్ట్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందించారు. మురికి కూపంలో జీవిస్తున్న ప్రజల జీవన స్థితి గతులను మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. సామాజిక బాధ్యతతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని చెప్పుకొచ్చారు. 'అక్కడి ప్రజల జీవితాలు మారొద్దని మీరు కోరుకుంటున్నారా. మూసీ అభివృద్ధి జరగవద్దని మీరు చెబుతున్నారా. ప్రతిదానికి అడ్డుపడుతున్నారు. పేదవాళ్లు పేదవాళ్లుగానే ఉండాలని కోరుకుంటున్నారా? మురికి కూపంలో ఉండేవారు అక్కడే ఉండాలని కోరుకుంటున్నారా. సలహాలు, సూచనలు ఉంటే ఇవ్వండి. మీలాగా ప్రచార ఆర్భాటాలు చేసి వదిలేసే ప్రభుత్వం కాదు మాది' అంటూ కేటీఆర్‌కు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు బీఏసీలో చెప్పిన విషయాన్ని వారి సభ్యులకు కూడా చెప్పాలని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఒక ప్రశ్నపైనే సభా సమయాన్ని వృధా చేయొద్దన్నారు. మూసీ ప్రాజెక్ట్ డీపీఆర్‌ను యుద్ధ ప్రాతిపదికన తాము సిద్ధం చేయలేదని తెలిపారు. 2024 డిసెంబర్‌లో డీపీఆర్ తయారీ కోసం మెయిన్ హర్ట్ కంపెనీకి బాధ్యత అప్పగించామన్నారు. ఫిబ్రవరి 2026లో డీపీఆర్ సిద్ధమైందని చెప్పారు. 50 మీటర్ల బఫర్ జోన్ ఉండాలని 2016లో గత బీఆర్ఎస్ ప్రభుత్వమే జీవో ఇచ్చిందని.. ఆ జీవోనే తాము అమలు చేస్తున్నామని తెలిపారు. వచ్చే బోర్డ్ మీటింగ్‌లో ఏడీబీ నుంచి అప్రూవల్ వస్తుందని ఆశిస్తున్నామన్నారు. ఆ సంస్థ ఇవ్వకపోతే మరో సంస్థ ఇస్తుందన్నారు. మెయిన్ హర్ట్ కంపెనీ అనేక పనులు చేసిందని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టిన ఏ పనినీ తాము ఆపలేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఏ ప్రశ్నకు కూడా మంత్రి సంతృప్తికరమైన సమాధానం చెప్పలేదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్ని దశల్లో అభివృద్ధి జరుగుతుందో చెప్పలేదన్నారు. ఈ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తోందని అన్నారు. మూసీని మురికి కూపంగా మార్చిందే కాంగ్రెస్ అంటూ కేటీఆర్ విమర్శలు గుప్పించారు.

## రాజులు పోయినా, రాజ్యాలు పోయినా
# రాచరిక పోకడలు ఇంకా పోలేదు

- నియంత పోకడలతో బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోంది
- సమయం, సందర్భం లేకుండా నచ్చినట్లు మాట్లాడుతున్నారు
- సభ సాంప్రదాయాలను గౌరవించకపోడం తెలంగాణ సంస్కృతికి విరుద్ధం శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు



హైదరాబాద్ : రాజులు పోయినా, రాజ్యాలు పోయినా రాచరిక పోకడలు పోలేదని బీఆర్ఎస్ పార్టీ తీరుపై సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలతో మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతుందనుకున్నానని, కానీ వారు నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆక్షేపించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చపై ఆయన అసెంబ్లీలో సమాధానమిచ్చారు. విపక్ష నేత సమయం, సందర్భం లేకుండా నచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నాయకులని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు అదే అహంకార ధోరణి, అధికారం పీకేసినా అదే అహంకారంతో వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. నూతన గవర్నర్‌ను కలవడానికి ప్రతిపక్ష నేత కేసీఆర్ వస్తారనుకున్నామని, రాకపోగా సభ సాంప్రదాయాలను గౌరవించకపోడం తెలంగాణ సంస్కృతికి పూర్తి విరుద్ధం అని అసహనం వ్యక్తం చేశారు.


**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
ది డిప్యూటీ కమీషనర్ వారి కార్యాలయం, అమీన్‌పూర్, సర్కిల్ - 47, శేరిలింగంపల్లి జోన్, GHMC
నోటిఫికేషన్

నిట్ నెం.01/DC/AMPR-C-47/SLPZ/GHMC/2025-26, తేదీ: 17-03-2026

వార్డు 269, భారతి నగర్, సర్కిల్-47, అమీన్‌పూర్, SLP జోన్ CMC పరిధిలోని కన్యాపరమేశ్వరి ఆలయం పక్కన ఉన్న 'మోడల్ రైతు బజార్'లో వ్యాపార ప్రయోజనాల నిమిత్తం స్టాళ్లను లీజుకు ఇవ్వడానికి - సీల్డ్ టెండర్-కమ్-ఓపెన్ వేలం ప్రక్రియ ద్వారా - సాధారణ మరియు రిజర్వ్ వర్గాలకు చెందిన అర్హులైన వ్యక్తుల నుండి టెండర్ షెడ్యూళ్లను జారీ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.

టెండర్ షెడ్యూళ్ల జారీ / స్వీకరణ స్థలం: డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, అమీన్‌పూర్, సర్కిల్-47, SLP జోన్. GHMC.

దరఖాస్తు పత్రాల స్వీకరణ తేదీ: 23.03.2026 నుండి తేదీ 30.03.2026 వరకు, పని దినాలన్నింటిలోనూ కార్యాలయ వేళల్లో మధ్యాహ్నం 2.30 గంటల వరకు.

టెండర్ షెడ్యూళ్ల జారీ తేదీ: తేదీ: 01.04.2026 నుండి తేదీ 02.04.2026 వరకు, పని దినాలన్నింటిలోనూ కార్యాలయ వేళల్లో మధ్యాహ్నం 2.30 గంటల వరకు.

టెండర్ షెడ్యూళ్ల సమర్పణకు చివరి తేదీ: **తేదీ 04.04.2026 నుండి తేదీ 06.04.2026** మధ్యాహ్నం 3.30 గంటల వరకు.

టెండర్ షెడ్యూళ్ల ప్రారంభం, పరిశీలన మరియు బహిరంగ వేలం తేదీ / సమయం / స్థలం: **07.04.2026 ఉదయం 10.30 గంటలకు,** డిప్యూటీ కమిషనర్ వారి కార్యాలయం, అమీన్‌పూర్, సర్కిల్-47, SLP జోన్, CMC వద్ద.

**దరఖాస్తు రుసుము:** (వాపసు కానిది): 1) CMC, హైదరాబాద్ కమీషనర్ గారికి అనుకూలంగా. రూ. 500/-. DD కమిషనర్, CMC, హైదరాబాద్ వారి పేరిట: రూ. 90/-

దరఖాస్తుతో పాటు **EMD: అనుబంధం-Iలో జతచేయబడింది.**

సం/- డిప్యూటీ కమీషనర్, అమీన్‌పూర్, సర్కిల్-47, SLP జోన్, GHMC

DIPR.RO.No.17273-PP/CL/Advt/1/2025-26 , Dt: 18-03-2026


# అణగారిన వర్గాల ఆత్మగౌరవం కాంగ్రెస్

- గిరిజన ప్రాంతాల వనరులపై బీజేపీకి ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు
- ఏఐసీసీ ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సమావేశంలో మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆదివాసీ ప్రాంతాల సహజ వనరులపై బీజేపీ కేంద్ర ప్రభుత్వం చూపుతున్న ఆసక్తి, ఆ ప్రాంతాల ప్రజల అభివృద్ధిపై మాత్రం కనిపించడం లేదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఖనిజ సంపద, అటవీ వనరుల పై ఉన్న శ్రద్ధ అక్కడి ఆదివాసీలపై లేదని మండిపడ్డారు. గ్రామ స్వయం పాలనకు కీలకమైన గ్రామ సభలను, పెసా చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం యథేచ్ఛగా ఉల్లంఘిస్తోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సభల అనుమతి లేకుండా అనేక ప్రాజెక్టులను అమలు చేయడం ద్వారా ఆదివాసీల హక్కులను హరిస్తోందని ఆమె ఆరోపించారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేశారు.

భారతదేశ ఆత్మగా కాంగ్రెస్ పార్టీ నిలిచిందని, అణగారిన వర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడటంలో కాంగ్రెస్ చారిత్రాత్మకంగా ముందుంటుందని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసీల హక్కులు, అభివృద్ధి, స్వాభిమానాన్ని కాపాడటం కోసం ఆందోళనకు కాంగ్రెస్ సిద్ధమని స్పష్టం చేశారు. న్యూఢిల్లీ లోని ఇందిరా భవన్‌లో లోక్ సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, ఆదివాసి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు విక్రాంత్ భూరియా అధ్వర్యంలో బుధవారం నాడు ఏఐసీసీ ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పాల్గొని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ఆదివాసీ గిరిజన సమాజాల అభివృద్ధి, హక్కుల పరిరక్షణ, స్వయం పాలన బలోపేతం వంటి అంశాలపై ఆమె తన అభిప్రాయాలను వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆదివాసీ గిరిజనుల అస్తిత్వాన్ని కాపాడుతూ, వారి అభివృద్ధి కోసం తీసుకున్న చర్యలను, ప్రవేశ పెట్టిన చట్టాలను వివరించారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులని, వారి జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు దేశ సంపదలో అంతర్భాగమని పేర్కొన్నారు. అందుకే తొలి ప్రధాని నెహ్రూ హయం నుంచి మన్మోహన్ సింగ్ వరకు ఆదివాసీ గిరిజనుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వాలు పాటు పడ్డాయని గుర్తు చేశారు. కాని బీజేపీ పాలనలో అడవి బిడ్డల భూములు, అటవీ వనరులు, జీవనాధారాన్ని కోల్పోయే పరిస్థితులు రావడం అత్యంత ఆందోళనకరమని ఆమె అన్నారు. అభివృద్ధి అనేది ప్రజల సంక్షేమాన్ని కాపాడుతూ, వారి గౌరవాన్ని నిలబెట్టే విధంగా ఉండాలని తెలిపారు. కాని ప్రస్తుతం మైనింగ్ కార్యకాలపాల కోసం అడవులను పర్యవరణాన్ని ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు.

ఈ సందర్భంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలపై మంత్రి సీతక్క తీవ్ర విమర్శలు చేశారు. ఆదివాసీ గిరిజన ప్రాంతాలను వనరుల నిల్వలుగా మాత్రమే చూస్తూ, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆమె ఆరోపించారు. అభివృద్ధి పేరుతో గిరిజనుల భూములను స్వాధీనం చేసుకోవడం, వారి అనుమతి లేకుండా ప్రాజెక్టులను అమలు చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆమె అన్నారు.

అదేవిధంగా, గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతి, వేష భాషలను, ప్రత్యేక గుర్తింపును దెబ్బతీసే విధంగా విధానాలు అమలు చేస్తున్నారని మంత్రి సీతక్క అన్నారు. గిరిజనులను "వనవాసులు"గా పేర్కొంటూ వారి అస్థిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె విమర్శించారు.

ఆదివాసీలకు విద్య, వైద్య సదుపాయాలు పెంపొందించడం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని అన్నారు. ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, సంక్షేమ పథకాల ద్వారా గిరిజన పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. గిరిజన ఆదివాసీ యువతను ఆర్థికంగా బలపరచడానికి స్వయం ఉపాధి అవకాశాలు, అటవీ ఉత్పత్తులకు సరైన ధరలు కల్పించే విధానాలు అమలు చేయాలని కోరారు.

గ్రామ సభల ఆమోదం లేకుండా ఎలాంటి భూసేకరణలు, ప్రాజెక్టులు చేపట్టకూడదని మంత్రి స్పష్టం చేశారు. గిరిజనుల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమని, వారి అభిప్రాయాలను గౌరవిస్తూ విధానాలు రూపొందించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తూ గిరిజనుల సంక్షేమాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంపీ బలరాం నాయక్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, అన్ని రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొని ఆదివాసీ గిరిజన సమస్యలు, అభివృద్ధి అవకాశాలపై చర్చించారు. ఆయా వర్గాల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టాల్సిన కార్యాచరణ రూపొందించారు.

# రైతులకు ఉగాది కానుక

- రైతు భరోసాపై మంత్రి తుమ్మల వ్యాఖ్యలు
- ఈనెల 22న 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ
- నేడు సిద్ధిపేట జిల్లా నర్మెటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించనున్న సీఎం రేవంత్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఉగాది కానుకగా నేడు సిద్ధిపేట జిల్లా నర్మెటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబోతున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. ఈ ఫ్యాక్టరీని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశామని, నర్మెటలో 3 రోజుల పాటు వ్యవసాయ ప్రదర్శన కూడా నిర్వహిస్తున్నామని ఈ ప్రదర్శనకు మంత్రులు, ప్రజా ప్రతినిధులందరి నీ ఆహ్వానించామన్నారు. బుధవారం నాడు మంత్రులతో కలిసి మీడియాతో మాట్లాడిన తుమ్మల.. రైతు భరోసాపై కీలక ప్రకటన చేశారు. ఈనెల 22న రైతు భరోసా నిధులను కాదూ సీఎం విడుదల చేస్తారని వెల్లడించారు. 22న 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు జమ చేయబోతున్నామని తెలిపారు. ఎన్ని ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ రైతు సంక్షేమ కార్యక్రమాలు ఆగవద్దని సీఎం చెప్పినట్లు తెలిపారు. ఈ ప్రభుత్వానికి రైతాంగమే ప్రాధాన్యత అని చెప్పారు. ఎన్నికల్లో రాహుల్ గాంధీ హామీ ఇచ్చినట్లు రుణమాఫీ చేస్తామని చెప్పినట్లు చేసి చూపించామన్నారు. మొక్క జొన్న కొనుగోళ్లపై ధర్నాలు చేయడం తేలికైన పని కానీ ధర్నాలు చేస్తున్నవారే కేంద్రంలో ఉన్నారని వారు కొనుగోలు చేయడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయకపోయినా తెలంగాణ ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోళ్లను ఇవాళ్టి నుంచి ప్రారంభించిందని చెప్పారు.

# ప్రజా పాలనలో అర్హులైన అందరికీ ఇళ్లు ఇస్తాం

- శాసన మండలిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై చర్చ
- మంజూరు సమస్యలపై విపక్షాల ప్రశ్నలు
- 3,24,593 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామన్న మంత్రి పొంగులేటి

హైదరాబాద్ : ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు నిరంతర ప్రక్రియ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టంచేశారు. శాసన మండలిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, మంజూరు సమస్యలపై ఎమ్మెల్సీలు నవీన్ రెడ్డి, మధుసూధనాచారి ప్రశ్నలు అడిగారు. టాటా ఏస్ లాంటి కిరాయి వాహనం నడుపుకుంటే ఫోర్ వీల్స్ వాహనం కింద లెక్కేసి ఇందిరమ్మ పథకానికి అనర్హుడని చెబుతున్నారని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే బేస్‌మెంట్లు కట్టుకున్న ఇళ్లను అనుమతించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు ఎన్నికల హామీ కాదని, ప్రజా పాలనలో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటివరకు 3,24,593 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని మంత్రి తెలిపారు.

శామ్‌సంగ్ భారత్‌లో గెలాక్సీ ఎం17ఈ ఐదు జీ స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది, ప్రారంభ ధర 13,999 రూపాయలు. యువత అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఈ ఫోన్‌లో 6.7 అంగుళాల 120 హెర్ట్జ్ డిస్‌ప్లే, 6000 ఎంఏహెచ్ బ్యాటరీ, శక్తివంతమైన ప్రాసెసర్, 50 మెగాపిక్సెల్ కెమెరా వంటి ఫీచర్లు ఉన్నాయి. దీర్ఘకాలిక బ్యాటరీ, స్మూత్ పనితీరు, మెరుగైన ఫోటోగ్రఫీతో పాటు కృత్రిమ మేధస్సు ఆధారిత సౌకర్యాలు కూడా అందుబాటులో ఉన్నాయి. అదనంగా భద్రత కోసం ప్రత్యేక రక్షణ వ్యవస్థలు, ఆరు సంవత్సరాల సాఫ్ట్‌వేర్ అప్‌డేట్లు కల్పించబడుతున్నాయి. ఈ ఫోన్ ఆన్‌లైన్ మరియు రిటైల్ స్టోర్లలో మార్చి 20 నుండి విక్రయానికి అందుబాటులోకి రానుంది.

## విజయనగరంలో ప్యూర్‌పవర్ కొత్త షోరూమ్ ప్రారంభం



ప్యూర్‌పవర్ ఆంధ్రప్రదేశ్‌లో తన ప్రాబల్యాన్ని పెంచుకుంటూ విజయనగరం లో కొత్త ఆధునిక షోరూమ్‌ను ప్రారంభించింది. ఈ కేంద్రం సాధారణ విక్రయ స్థలం కాకుండా గృహాలు మరియు వ్యాపారాల కోసం అధునాతన విద్యుత్ నిల్వ మరియు శాశ్వత శక్తి పరిష్కారాలను పరిచయం చేసే వేదికగా రూపొందించబడింది. నిరంతర విద్యుత్ సరఫరా, శక్తి సామర్థ్యం పెంపు మరియు భద్రతపై దృష్టి సారిస్తూ ఈ ఉత్పత్తులు రూపొందించబడ్డాయి. శుభ్రమైన శక్తి వినియోగం వైపు ప్రాంతంలో పెరుగుతున్న అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ షోరూమ్ వినియోగదారులకు స్వయం శక్తి సాధనకు తోడ్పడుతుంది. ఈ ప్రారంభం ద్వారా కంపెనీ స్థిరమైన మరియు విశ్వసనీయ శక్తి భవిష్యత్తు సాధనలో తన కట్టుబాటును మరింత బలపరచింది.

## సిబిల్ స్కోర్ పర్యవేక్షణ భారత్‌లో విస్తరణ




ట్రాన్స్‌యూనియన్ సిబిల్ నివేదిక ప్రకారం భారత్‌లో సుమారు 18.3 కోట్ల మంది తమ సిబిల్ స్కోర్‌ను స్వయంగా పర్యవేక్షించడం ప్రారంభించగా, ఇది ఆర్థిక అవగాహనలో పెద్ద మార్పుకు సంకేతంగా నిలిచింది. ఏడాది వారీగా 27 శాతం వృద్ధితో కొత్తగా పర్యవేక్షణ మొదలుపెట్టిన వారి సంఖ్య పెరిగింది. సగటు స్కోర్ 728కు చేరగా, పర్యవేక్షణ ప్రారంభించిన వారిలో 45 శాతం మంది ఆరు నెలల్లో తమ స్కోర్‌ను మెరుగుపరుచుకున్నారు. ముఖ్యంగా యువత, మహిళలు మరియు నగరాల వెలుపల ప్రాంతాల వారు ఈ మార్పుకు నాయకత్వం వహిస్తున్నారు.



# విజయ్‌కు సీఎం పదవి, సగానికిపైగా సీట్లు..


● జాతీయ పార్టీ ఆఫర్‌ను తిరస్కరించిన టీవీకే ● టీవీకే పార్టీ ప్రధాన కార్యదర్శి సంచలన వ్యాఖ్యలు ● తమిళనాడులో ఏప్రిల్ 23న ఎన్నికల పోలింగ్ ● అధికార డీఎంకేను అడ్డుకోడానికి బీజేపీ వ్యూహాలు ● విజయ్‌ను ఎన్డీయేలోకి తీసుకొచ్చే ప్రయత్నం

తమిళనాడు ఎన్నికల్లో నటుడు విజయ్ పార్టీ తమిళగ వెత్రి కళగం (టీవీకే) దాదాపు ఒంటరి పోరుకే సిద్ధమయ్యింది. ఆయనతో పొత్తులకు బీజేపీ ప్రయత్నించిందనే ఊహాగానాల నడుమ ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి అధవ్ అర్జున సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఓ పార్టీ తమతో పొత్తుకు ప్రయత్నించిందని, అధినేత విజయ్‌కు ముఖ్యమంత్రి పదవితో పాటు సమాన సీట్ల వాటాను ఆఫర్ చేసిందని అన్నారు. విజయ్‌తో ఆ పార్టీ పొత్తులు కోరుకుంటోందని టీవీకే ప్రధాన కార్యదర్శి చెప్పారు. కానీ విజయ్ ఆ ఆఫర్‌ను తిరస్కరించారని అర్జున ఉద్ఘాటించారు. ఆ పార్టీ పేరును అర్జున బయటపెట్టనప్పటికీ 'ముఖ్యమంత్రి పదవి కోసం విజయ్ ఢిల్లీకి లొంగిపోరు' అని ఆయన వ్యాఖ్యానించడంతో ఆ ఆఫర్ ఇచ్చింది బీజేపీయే అని కొందరు భావిస్తున్నారు.

"ముఖ్యమంత్రి పదవి కోసం విజయ్ ఢిల్లీకి లొంగిపోయే వ్యక్తి కాదు.. ఆ పార్టీ 50 శాతం నుంచి 90 స్థానాలు సహా అనేక ఆఫర్లు ఇచ్చింది.. కానీ, విజయ్ తాను ప్రజలను నమ్ముకుంటానని పదవులను కాదని వాటిని సున్నితంగా తిరస్కరించారు" అని టీవీకే పార్టీ సమావేశంలో అర్జున వ్యాఖ్యానించారు.బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే వర్గాలు ఇరు పక్షాల మధ్య చర్చలు జరుగుతున్నాయని ప్రకటించిన సంగతి తెలిసిందే. విజయ్‌కు డిప్యూటీ సీఎం పదవితో పాటు 55 స్థానాలను ఆఫర్ చేసినట్లు తెలిపాయి.

అయితే, ఈ ఆఫర్‌పై ఎన్డీయేలోని భాగస్వామ్య పక్షాలు సంతృప్తిగా లేవని కూడా ఆ వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా అన్నాడీఎంకే తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తమిళనాడు మాజీ సీఎం ఎడప్పాడి పళనిసామి ఇటీవల మీడియాతో మాట్లాడుతూ... పొత్తులపై టీవీకేతో ఎలాంటి చర్చలు, సంప్రదింపులు జరపడం లేదని తేల్చిచెప్పారు. విజయ్ ఎన్డీయేలో చేరితే తమ పట్టు సడలుతుందని ఈపీఎస్ ఆందోళన చెందుతున్నారనే విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.బీజేపీ మాత్రం డీఎంకేను మళ్లీ అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలంటే విస్తృత కూటమి అవసరమని భావిస్తోంది.

బహిరంగంగా బీజేపీ తన మిత్రపక్షానికి మద్దతు తెలుపుతుంది. కానీ, లోపాయికారీగా మాత్రం విజయ్‌ను బీజేపీ సంప్రదించిందని విశ్వసనీయ వర్గాలు సూచిస్తున్నాయి. తమిళనాడు రాజకీయాల్లో సినీ తారలు అత్యంత ప్రభావం చూపుతారనేది కమలనాథులకు పూర్తి అవగాహన ఉంది. డీఎంకేను ఓడించాలంటే స్టాలిన్ వ్యతిరేక ఓటు బ్యాంకును ఏకం చేయాల్సిన అవసరం ఉందని కూడా బీజేపీ భావిస్తోంది. ఇందులో భాగంగా అన్నాడీఎంకే ప్రత్యర్థి వర్గాలను కూడా తమ విభేదాలను పక్కన పెట్టి రాజీపడేలా ప్రోత్సహించింది. కానీ, ఇప్పటివరకు ఆ వ్యూహం వికటించింది.అయితే, విజయ్ మాత్రం తాను ఏ పార్టీతో పొత్తు పెట్టుకోనని, ముఖ్యంగా బీజేపీ తనకు సైద్ధాంతిక శత్రువని, డీఎంకే తనకు రాజకీయ శత్రువని ప్రకటించారు. ఈ పరిణామాలను బట్టి ఎన్నికల్లో విజయ్ పార్టీ టీవీకే ఒంటరిగానే పోటీ చేస్తుందని స్పష్టమవుతోంది.



# నవ్వులు పూయించిన ఖర్గే

● వీడ్కోలు సందర్భంగా పలువురు నేతలపై చమక్కులు ● దేవెగౌడపైనా ఖర్గే వ్యాఖ్యలు.. మోడీ నవ్వులు

న్యూఢిల్లీ : రాజ్యసభలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. అనేక అంశాలపై అధికార, విపక్ష నేతల మధ్య వాడీవేడీ చర్చ జరిగే సభలో నేడు ఆహ్లాదకర వాతావరణం కనిపించింది. జేడీఎస్ అధినేత దేవెగౌడ సహా పలువురి సభ్యుల పదవీకాలం ముగియనుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వీడ్కోలు ప్రసంగం చేశారు. ఈ క్రమంలో మాజీ ప్రధాని దేవెగౌడను ఉద్దేశిస్తూ.. 'ప్రేమ, పెళ్లి' పదాలను ఉపయోగించడంతో సభలో నవ్వులు విరిశాయి. ఖర్గే మాటలతో ప్రధాని మోదీ కూడా నవ్వులు చిందించారు. "దేవెగౌడతో 54ఏళ్లుగా పరిచయం. వారితో కలిసి పనిచేశాను. కానీ, ఏం జరిగిందో తెలియదు కానీ, మాతో కలిసి పనిచేసి.. చివరకు కేంద్రంలోని అధికార పార్టీతో చేతులు కలిపారు" అని ఖర్గే పేర్కొన్నారు. ఈ క్రమంలో తమతో 'డేటింగ్' చేసి వారిని 'పెళ్లి' చేసుకున్నారనే పదాలు వాడడంతో సభలు నవ్వులు విరిశాయి.

1996 లోక్‌సభ ఎన్నికల తర్వాత యునైటెడ్ ఫ్రంట్ ఏర్పడగా.. దేవెగౌడ కొంతకాలం ప్రధానమంత్రిగా పనిచేశారు. ఆ కూటమికి కాంగ్రెస్ బయటనుంచి మద్దతు ఇచ్చింది. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో సమయంలోనూ జేడీఎస్, కాంగ్రెస్‌లు కలిసి పోటీచేశాయి. ఆ తర్వాత ఎన్డీయేతో పొత్తుపెట్టుకున్న జేడీఎస్.. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంలో కొనసాగుతోంది. ఈ పరిణామాలను ప్రస్తావిస్తూ ఖర్గే వ్యాఖ్యలు చేశారు.

**రాజకీయాల్లో పూర్తి విరామం ఉండదు..**

ఏప్రిల్, జులై మధ్యకాలంలో 59 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ సభలో ప్రసంగిస్తూ.. వారి సేవలను కొనియాడారు. పార్లమెంట్‌ను ఓపెన్ యూనివర్సిటీగా అభివర్ణించిన మోదీ.. రాజకీయాల్లో పూర్తి విరామం అనేది ఉండదన్నారు. సభలో లేనప్పటికీ సామాజిక జీవితంలో చురుకుగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా హెచ్‌డీ దేవెగౌడ, మల్లికార్జున ఖర్గే, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ సేవలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. వారు తమ సగం జీవితం పార్లమెంటరీ కార్యకలాపాల్లో గడిపారని ప్రశంసించారు.

# ఈడీ సోదాలను సీఎం అడ్డుకోవడం సరికాదు

### సీఎం మమతపై సుప్రీంకోర్టు అసహనం



న్యూఢిల్లీ : బంగాల్ సీఎం మమతా బెనర్జీపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. జనవరి 8న కోల్‌కతాలోని ఐప్యాక్ కార్యాలయంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోదాలను సీఎం మమత అడ్డుకొని, అంతరాయం కలిగించడాన్ని దేశ సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టింది. అది హర్షించదగిన పరిణామం కాదని న్యాయమూర్తులు జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్‌వీ అంజారియాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ అంశంపై ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు వింటూ భారత సర్వోన్నత న్యాయస్థానం ఈ కామెంట్స్ చేసింది. ఈ విధమైన అసాధారణ పరిస్థితుల్లో ఈడీ సోదాలకు, విధి నిర్వహణకు ఆటంకం కలిగితే, దానికి ఒక రాజ్యాంగపరమైన పరిష్కారం అనేది లేని పరిస్థితి ఉండకూడదని బెంచ్ పేర్కొంది. ఒకవేళ భవిష్యత్తులో ఈడీ సోదాలకు వేరొక ముఖ్యమంత్రి అడ్డుతగిలితే పరిస్థితేంటి? ఈడీ ఎలాంటి రాజ్యాంగపరమైన పరిష్కారానికి నోచుకోకుండానే ఉండిపోవాలా? అని ధర్మాసనం ప్రశ్నించింది.

**సీఎం మమత, అధికారులపై కేసులు నమోదుచేయాలి: ఈడీ**

ఎన్నికల సలహాలను అందించే ఐప్యాక్ సంస్థ చీఫ్ ప్రతీక్ జైన్ కోల్‌కతా నివాసంలో జనవరి 8న తాము చేసిన సోదాలను సీఎం మమతా బెనర్జీ అడ్డుకున్నారంటూ సుప్రీంకోర్టును ఈడీ ఆశ్రయించింది. తమ సోదాలు జరుగుతుండగానే ప్రతీక్ జైన్ నివాసంలోకి సీఎం ప్రవేశించి, ల్యాప్‌టాప్, ఫోన్, పలు డాక్యుమెంట్లను తీసుకెళ్లారని ఆరోపించింది. సీఎం హోదాలో ఉన్న మమతా బెనర్జీ ఇలా చేయడం తీవ్రమైన అధికార దుర్వినియోగమేనని సుప్రీంకోర్టుకు ఈడీ తెలిపింది. ఈవిధంగా వ్యవహరించినందుకు ముఖ్యమంత్రి మమతపై, ఆమెతో కలిసి ఈడీ దర్యాప్తుకు అంతరాయం కలిగించిన రాష్ట్ర అధికారులపై పోలీసు కేసులు నమోదు చేయాలని దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరింది.

ఈడీకి పిటిషన్ వేసే అవకాశమివ్వడం సమాఖ్య వ్యవస్థకు ముప్పు: బంగాల్ ప్రభుత్వం ఈ వ్యవహారంలో బంగాల్ రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ అడ్వకేట్ శ్యామ్ దివాన్ వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పిటిషన్‌ను దాఖలు చేసే అవకాశాన్ని ఒక కేంద్ర ప్రభుత్వ విభాగానికి కల్పించడం అనేది దేశ సమాఖ్య వ్యవస్థకు ముప్పు లాంటిదని శ్యామ్ దివాన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలపై పిటిషన్లు వేసే హక్కు సీబీఐ, ఈడీ, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ వంటి దర్యాప్తు సంస్థలకు లేదన్నారు. రాష్ట్రస్థాయి దర్యాప్తు సంస్థలైన సీఐడీ, విజిలెన్స్ కమిషన్, యాంటీ కరప్షన్ బ్యూరోలకు కూడా ఇలాంటి హక్కు లేదని ఆయన సుప్రీంకోర్టులో వాదన వినిపించారు.

**ముఖ్యమంత్రే సోదాలను అడ్డుకుంటే ఏం చేయాలి?**

ఈక్రమంలో న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా జోక్యం చేసుకొని కీలక ప్రశ్నలు అడిగారు. నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రే కేంద్ర దర్యాప్తు సంస్థ సోదాలను అడ్డుకునే అసాధారణ పరిస్థితులు తలెత్తితే ఏం చేయాలని ఆయన ప్రశ్నించారు. ఈ కేసులో తమ సోదాలను స్వయంగా సీఎం మమతా బెనర్జీయే అడ్డుకున్నారని కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ ఆరోపిస్తోందని న్యాయమూర్తి గుర్తుచేశారు. "ఒకవేళ ఆర్టికల్ 226ను అమలు చేయలేకపోతే, ఆర్టికల్ 32ను కూడా అమలు చేయలేరు. అలాంటప్పుడు ఎవరు నిర్ణయిస్తారు? భవిష్యత్తులో వేరొక ముఖ్యమంత్రి, వేరొక దర్యాప్తు సంస్థ సోదాలకు అడ్డుతగలొచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగపరమైన పరిష్కారమేంటి అనే విషయంలో శూన్యత ఉండకూడదు" అని న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా తెలిపారు.

**నేరుగా కేంద్ర ప్రభుత్వమే చర్యలను చేపట్టాలి: బంగాల్ ప్రభుత్వ అడ్వకేట్**

తదుపరిగా బంగాల్ ప్రభుత్వం తరఫు న్యాయవాది శ్యామ్ దివాన్ వాదనను కొనసాగిస్తూ, ఇలాంటి అంశాలకు రాజ్యాంగం ఒక పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర దర్యాప్తు సంస్థ సొంతంగా కాకుండా, నేరుగా కేంద్ర ప్రభుత్వమే తగిన చర్యలను చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యపై నెలకొన్న శూన్యత కారణంగా, విస్తృత ధర్మాసనం ద్వారా అధికారిక నిర్ణయం అవసరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈవిధంగా దర్యాప్తు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వాలపై పిటిషన్లు వేసే అవకాశాన్ని కల్పిస్తే, ఇందులో కోర్టులు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని న్యాయవాది శ్యామ్ దివాన్ చెప్పారు. దీనివల్ల దేశ సమాఖ్య వ్యవస్థ ప్రమాదంలో పడుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పరిష్కారానికి నోచుకోని న్యాయవివాదాలకు దారితీస్తుందన్నారు. ఇక ఈ కేసుపై తదుపరి వాదనలను మార్చి 24న వింటామని సుప్రీంకోర్టు బెంచ్ తెలిపింది.



# తమిళనాడులో టీవీకే ఒంటరి పోరు !

● విజయ్ నిర్ణయంతో ● రాష్ట్రంలో పెరిగిన ఉత్కంఠ !

సూర్య ప్రతినిధి, చెన్నై : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమిళగ వెత్రి కళగం ( టీవీకే పార్టీ) ఒంటరిగా పోటీచేయాలని నిర్ణయం తీసుకుంది. మొత్తం 234 అసెంబ్లీ స్థానాల్లో ఒంటరిగా పోటీ చేయనున్నట్లు టీవీకే పార్టీ ఎన్నికల ప్రచార నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఆదవ్ అర్జున తెలిపారు.టీవీకే పార్టీ అధినేతకు పలు పార్టీల నుంచి పొత్తు కోసం ఆఫర్లు వచ్చినా, దళపతి వాటిని సున్నితంగా తిరస్కరించారని పేర్కొన్నారు. ఢిల్లీ నేతలకు సలాం కొట్టడం ఇష్టం లేక, సొంత అజెండా ఉండటం ముఖ్యమని భావించినట్లు చెప్పుకొచ్చారు

**తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు 2026**

దేశ వ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూ స్తున్న 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23న జరగనున్నాయి. ఇదివరకే ఈసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది. మే 4న ఓట్లు లెక్కించి, ఫలితాలు ప్రకటించనుంది. సాధారణంగా గత కొన్ని దశాబ్ధాలుగా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే, అన్నాడిఎంకె నేతృత్వంలోని కూటములు, నామ్ తమిళర్ పార్టీ ఒంటరిగా పోటీ చేసేవి. అయితే ఈసారి నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెత్రి కళగం (టీవీకే) పార్టీ రేసులోకి రావడం రాజకీయ ముఖచిత్రాన్నే మార్చేసింది. అందులోనూ ఏ పార్టీతో పొత్తు లేకుండా టీవీకే సొంతంగా పోటీ చేయనుండటం తమిళ ప్రజలతో పాటు దక్షిణాదిని ఆకర్షిస్తోంది. ప్రజల కోసం పనిచేస్తానని, ఇతర పార్టీలతో కలిసి అధికారాన్ని పంచుకునేది లేదని విజయ్ భావిస్తున్నారు.

**విజయాన్ని నిర్దేశించే శక్తిగా తవేకా :** టీవీకే అధ్యక్షుడు విజయ్ తమిళ సినిమా పరిశ్రమలో స్టార్ హీరో. 33 ఏళ్లుగా హీరోగా నటిస్తున్న విజయ్ రాజకీయాల్లోకి వచ్చేందుకు సినిమాలకు గుడ్ బై చెప్పేశారు. ఆయన చివరి సినిమా జననాయగన్ విడుదులకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. పిల్లల నుంచి వద్ధుల వరకు అన్ని వయసు వారిలో అభిమానులు ఉన్నారు. గతంలో పలువురు ప్రముఖులు సినిమా నుంచి రాజకీయాలకు వచ్చి సక్సెస్ అయ్యారు. ఇప్పుడు విజయ్ సినీ రంగాన్ని వదిలి రాజకీయాల్లోకి వస్తున్నారు. యువత నుంచి 35 ఏళ్లలోపు యువ ఓటర్ల మద్దతు విజయ్కు ఉందని టీవీకే పార్టీ నేతలు చెబుతున్నారు.

**విజయ్ ను చేర్చుకోవాలని భాజపా యోచన :** విజయ్ అధికార పార్టీ డిఎంకెను రాజకీయ శత్రువుగా, భాజపాను సిద్ధాంతపరంగా శత్రువుగా భావించి విమర్శలు గుప్పించారు. అన్ని వేదికలపై డిఎంకెను తీవ్రంగా విమర్శించారు. ఈ ఎన్నికల్లో అన్నాడిఎంకె నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్(ఎన్ డి ఏ ) లో బీజేపీ భాగస్వామిగా ఉన్నందున, విజయ్ను తమ వైపు లాగితే, డిఎంకెను దెబ్బకొట్టొచ్చని భావించారని ప్రచారం జరిగింది. ఎన్డీయేలో చేరాలని విజయ్ తో బీజేపీ నేతలు చర్చించారని టీవీకే నేత ఆదవ్ అర్జున పేర్కొన్నారు. ఓ పెద్ద పదవి సైతం ఆఫర్ చేసినా విజయ్ రిజెక్ట్ చేశారన సంచలన విషయాలు వెల్లడించారు. కానీ విజయ్తో ఎలాంటి చర్చలు జరపలేదని బీజేపీ సహా ఎన్డీయే నేతలు స్పందిస్తున్నారు.

**234 స్థానాల్లో ఒంటరిగానే పోటీ :** చెన్నై కొలత్తూర్లో జరిగిన టీవీకే కార్యక్రమంలో ఆదవ్ అర్జున మాట్లాడుతూ.. ' తమిళ ప్రజలకు ఈ రోజు ఒక విషయం చెప్పాలి. ముస్లిం సోదరులు, క్రైస్తవ సోదరులు ఉపవాసం చేస్తున్న ఈ సమయంలో తమిళ ప్రజలకు ఈ విషయం స్పష్టం చేస్తున్నాం. తమిళనాడులోని 234 స్థానాల్లో ఒంటరిగానే పోటీ చేస్తున్నాం. ముస్లిం, క్రైస్తవులకు అండగా ఉంటాం.అన్ని వర్గాల వారి ఆకాంక్షలు నెరవేర్చుతాం. విజయ్ను తమ కూటమిలో చేర్చుకోవాలని పలు పార్టీలు ప్రయత్నించాయని, పదవులు ఆఫర్ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. జననాయగన్ విడుదలకు అడ్డంకులు రావడానికి కారణం ఇదేనంటూ పిడుగు లాంటి వార్త చెప్పారు.

# 'రూ.1000 ఈపీఎఫ్ పెన్షన్ ఒక జోక్'

● మోడీ సర్కార్‌పై కాంగ్రెస్ ఫైర్! ● 'ఈపీఎఫ్ కనీస పెన్షన్ సరిపోదు ● కార్మికుల, ఉద్యోగుల సంక్షేమం కోసం కేంద్రం తగిన చర్యలు తీసుకోవాలి



న్యూఢిల్లీ : ఉద్యోగ భవిష్య నిధి (ఈపీఎఫ్) కనీస పెన్షన్ ఇప్పటికీ రూ.1000 మాత్రమే ఉండటం ఒక జోక్ లాంటిదని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తప్పకుండా తగిన చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేసింది. పెరిగిన ధరల దృష్ట్యా ఈపీఎఫ్ కనీస పెన్షన్ సరిపోదని, దీన్ని గౌరవప్రదమైన స్థాయికి పెంచాలని ఓ పార్లమెంటరీ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు 12 ఏళ్ల మోదీ పాలనలో చాలా సామాజిక భద్రతా పథకాలను క్రమంగా బలహీనపర్చడం లేదా ఉద్దేశపూర్వకంగా విస్మరించడం జరిగిందని ఆయన ఆరోపించారు. ద్రవ్యోల్బణం పెరుగుతూపోతున్నా, ఈపీఎఫ్ కనీస పెన్షన్‌ను ఇప్పటిదాకా అస్సలు పెంచలేదన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా హిందీలో ట్వీట్ చేశారు.

**భారీ ద్రవ్యోల్బణంలో, అతి తక్కువ పెన్షనా**


"ఎంప్లాయిస్ పెన్షన్ స్కీం – 1995 ప్రకారం ఇప్పుడున్న కనీస నెలవారీ పెన్షన్ రూ.1000పై వెంటనే సమీక్ష నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వానికి పార్లమెంటరీ కమిటీ సిఫారసు చేసింది. కేవలం వెయ్యి రూపాయల కనీస పెన్షన్ నేటి అవసరాలను తీర్చలేదని కమిటీ నివేదించింది. నేటి జీవన వ్యయాలకు తగిన విధంగా, పెన్షనర్ల గౌరవప్రదమైన జీవితానికి ఉపయోగపడే స్థాయికి కనీస పెన్షన్‌ను పెంచాలని ఆ కమిటీ ప్రభుత్వానికి సూచించింది. కనీస పెన్షన్ ఇంత తక్కువగా ఉండటం వృద్ధులు, ఆర్థికంగా బలహీనులైన పెన్షనర్లను నేరుగా ప్రభావితం చేసింది. కేంద్ర ప్రభుత్వం తప్పుడు విధానాల వల్ల ఇప్పుడు ద్రవ్యోల్బణం తీవ్రస్థాయిలకు పెరిగిపోయింది. ఆరోగ్యసంరక్షణ వ్యయాలు కూడా చుక్కలను అంటాయి. నిత్యావసరాల ధరలు రాకెట్ వేగంతో పెరుగుతున్నాయి. ఇటువంటి తరుణంలో ఈపీఎఫ్ కనీస పెన్షన్ రూ.1000 మాత్రమే ఉండటం ఒక జోక్ లాంటిది" అని ట్వీట్‌లో జైరాం రమేశ్ పేర్కొన్నారు.

**ఈ నివేదికతోనైనా ప్రభుత్వం చర్యలను చేపట్టాలి**

"ఈపీఎఫ్ కనీస పెన్షన్ అంశం అనేది సామాజిక భద్రత, కోట్లాది మంది రిటైర్డ్ కార్మికులు, ఉద్యోగుల గౌరవప్రదమైన జీవితాలతో ముడిపడినది. కార్మికులు, టెక్స్‌టైల్స్, స్కిల్ డెవలప్‌మెంట్‌పై ఒక బీజేపీ లోక్‌సభ ఎంపీ సారథ్యంలో ఏర్పాటైన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ రూపొందించిన ఈ నివేదిక ఆధారంగానైనా ప్రభుత్వం చర్యలను చేపట్టాలి. ఇప్పటికైనా సర్కారు మేల్కొనాలి. కనీస పెన్షన్ పెంపు దిశగా అడుగులు వేయాలి" అని జైరాం రమేశ్ డిమాండ్ చేశారు.

**కార్మిక సంఘాల డిమాండ్: పార్లమెంటరీ కమిటీ అధ్యయనం**

కార్మికులు, టెక్స్‌టైల్స్, స్కిల్ డెవలప్‌మెంట్‌పై ఏర్పాటైన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ గ్రాంట్ల డిమాండ్లపై 15వ నివేదికను ఇటీవలే కేంద్ర ప్రభుత్వానికి అందించింది. ప్రస్తుతం రూ.1000గా ఉన్న ఈపీఎఫ్ కనీస పెన్షన్‌పై వెంటనే సమీక్ష నిర్వహించాలని సర్కారుకు సిఫారసు చేసింది. ఈపీఎఫ్ కనీస నెలవారీ పెన్షన్‌ను రూ.7,500కు పెంచాలని కార్మిక, ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈమేరకు డిమాండ్‌తో మార్చి 9న దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మూడు రోజులు నిరసన తెలిపాయి. ఏళ్లు గడిచినా, జీవన వ్యయాలు, నిత్యావసరాల ధరలు భారీగా పెరిగినా కనీస పెన్షన్‌ను అందుకు అనుగుణంగా పెంచకపోవడాన్ని కార్మిక, ఉద్యోగ సంఘాలు తప్పుపడుతున్నాయి. దీనిపై ఈ సంఘాలు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పెద్దసంఖ్యలో వినతిపత్రాలను సమర్పించాయి. దేశంలో అత్యధిక సంఖ్యలో ఉన్న వృద్ధులు, నిరుపేద వర్గాల పెన్షనర్ల ప్రయోజనాల పరిరక్షణ కోసం ఈపీఎఫ్ కనీస నెలవారీ పెన్షన్‌ను పెంచాలని కోరాయి. ఇదే అంశంపై కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ కూడా పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి తన వాదనను వినిపించింది. ప్రస్తుతం ఈపీఎఫ్ పరిధిలో ఉన్న సభ్యులందరికీ 1.16 శాతం చొప్పున కంట్రిబ్యూషన్‌ను అందిస్తున్నామని కార్మిక శాఖ తెలిపింది. దీంతోపాటు ప్రతినెలా రూ.1000 కనీస పెన్షన్ చెల్లింపునకు నిధులనూ ప్రభుత్వమే సమకూరుస్తోందని పేర్కొంది. అయినప్పటికీ కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం పక్షానే పార్లమెంటరీ కమిటీ సిఫారసులు చేసింది. నెలవారీ కనీస పెన్షన్‌ను పెంచాలని కోరింది.




# రాజకీయాల్లో విరమణ ఉండదు

● పదవీవిరమణ చేసిన ఎంపీలు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలి ● దేవెగౌడ, పవార్ నుంచి కొత్తగా ఎన్నికైన ఎంపీలు పాఠాలు నేర్చుకోవాలి రాజ్యసభలో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : రాజకీయాల్లో విరమణ అంటూ ఏమి ఉండదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. రాజ్యసభలో పదవీకాలం ముగిసిన సభ్యులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ప్రసంగించిన మోదీ, పదవీవిరమణ చేసిన సభ్యులు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. సభ నుంచి వెళ్లేవారు కొత్తగా వచ్చేవారికి స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. సభలో చర్చలు జరిగేటప్పుడు ఎన్నో రకాలు వాదనలు జరుగుతాయన్న మోదీ, ప్రజా ప్రయోజనాల పరిరక్షణే వాటి అంతిమ లక్ష్యమన్నారు."సభలో వివిధ అంశాలపై చర్చలు జరుగుతాయి. వాటిలో ప్రతి సభ్యుడు ఒక ప్రత్యేక పాత్ర పోషిస్తారు. కొన్ని మంచితో పాటు చెడు అనుభవాలు ఎదురవుతుంటాయి. ఇలాంటి సందర్భాల్లోనే పార్టీలకతీతంగా అందరిలో పరస్పర గౌరవ భావం ఏర్పడుతుంది. తమ పదవీ కాలం ముగిసి సభను వీడుతున్న సభ్యులకు నేను ఒక్కటి చెప్పాలనుకుంటున్నా. రాజకీయాల్లో ఎప్పుడు ముగింపు ఉండదు. మీ అనుభవాలు, మీ సేవలను దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది."అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు.

**కొత్తగా ఎన్నికైన ఎంపీలు పాఠాలు నేర్చుకోవాలని ప్రధాని మోదీ సూచన**

హెచ్‌డీ దేవెగౌడ, మల్లిఖార్జున ఖర్గే, శరద్ పవార్ వంటి సీనియర్ నాయకుల నుంచి కొత్తగా ఎన్నికైన ఎంపీలు పాఠాలు నేర్చుకోవాలని ప్రధాని మోదీ సూచించారు. వీరంతా తమ జీవితంలో సగానికి పైగా పార్లమెంటరీ సేవలోనే గడిపారని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్కు వీడ్కోలు తెలిపారు. సౌమ్యుడు, మృదుభాషి అయినా కఠిన నిర్ణయాలు తీసుకునే వ్యక్తిగా ఆయనను ప్రశంసించారు. విరామ సమయాల్లో కూడా హరివంశ్ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ, జాతీయ ప్రాముఖ్యం గల అంశాలపై యువతతో మమేకమయ్యారని గుర్తు చేశారు. " హెచ్‌డీ దేవెగౌడ, మల్లిఖార్జున ఖర్గే, శరద్ పవార్ తమ జీవితంలో సగానికి పైగా పార్లమెంటరీ సేవలో గడిపిన సీనియర్ నాయకులు. కొత్తగా ఎన్నికైన ఎంపీలు వారి నుంచి పాఠాలు నేర్చుకోవాలి. సభలో హాస్యం, వ్యంగ్యానికి చాలా అవకాశం ఉందని మనం అప్పుడప్పుడు వింటూనే ఉంటాం. ఈ రోజుల్లో బహుశా అది క్రమంగా తగ్గుతోంది. కానీ మన అఠవాలే మాత్రం ఆ విషయంలో ఎప్పటికీ ఎవర్గ్రీన్గా నిలుస్తారు. ఆయన వ్యంగ్యం, హాస్యాన్ని అందిస్తూనే ఉంటారని నాకు పూర్తి నమ్మకం ఉంది."

**అని ప్రధానమంత్రి --నరేంద్ర మోదీ, వ్యాఖ్యానించారు :** 'పాత, కొత్త పార్లమెంట్ భవనాల్లో పనిచేసిన అరుదైన ఘనత సొంతం' పదవీ విరమణ చేస్తున్న కొందరు సభ్యులు పాత, కొత్త పార్లమెంట్ భవనాలు రెండింటిలోనూ పనిచేసిన అరుదైన ఘనతను సాధించారని మోదీ అన్నారు. జీవితాన్ని తీర్చిదిద్దుకోవడానికి ఆరేళ్ల రాజ్యసభ పదవీకాలం అమూల్యమైన అవకాశమని చెప్పారు.

**26 స్థానాలు ఏకగ్రీవం :** కాగా, ఇటీవలె 10 రాష్ట్రాల్లోని 37 రాజ్యసభ స్థానాల భర్తీకి ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చింది. ఇందులో 26 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, మిగిలిన స్థానాలుకు పోలింగ్ నిర్వహించింది. ఇందులో బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, ---- చీఫ్ ఉపేంద్ర కుష్వాహా సహా పలువురు గెలిచారు. అటు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్, ఆర్పీఐ (ఏ) అధినేత రాందాస్ అఠావలె, అన్నాడీఎంకే నాయకుడు తంబిదురై, కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వీ, బీజేపీ సీనియర్ నాయకుడు వినోద్ తావ్డే, తృణమూల్ నేత బాబుల్ సుప్రియో తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌తో నాది "బలవంతపు పెళ్లి"

● వేధింపులు భరించలేకే కూటమి నుంచి బయటకు ● హెచ్‌డి దేవెగౌడ ఘాటు వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రెండో విడత పార్లమెంట్ సమావేశాల్లో మాజీ ప్రధాని హెచ్ డి దేవెగౌడ , మల్లికార్జున ఖర్గే పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాజ్యసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలపై దేవెగౌడ బుధవారం తీవ్రంగా స్పందించారు. దేవెగౌడ గతంలో కాంగ్రెస్‌తో "ప్రేమ"లో ఉండి, ఇప్పుడు మోదీ (బీజేపీ)ని "పెళ్లి" చేసుకున్నారని, అందుకు కారణం తనకు తెలియదని ఖర్గే వ్యాఖ్యానించారు. దీనిపై దేవెగౌడ స్పందిస్తూ.. ఖర్గే వాడిన పెళ్లి భాషలోనే గట్టి కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్‌తో తనది ఒక "బలవంతపు పెళ్లి" అని, అయితే ఆ సంబంధంలో ఎదురైన వేధింపుల కారణంగానే తాను "విడాకులు" తీసుకోవాల్సి వచ్చిందని దేవెగౌడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తాను కాంగ్రెస్ కూటమిని వదిలి వెళ్ళలేదని, వారే తనను దూరం పెట్టారని దేవెగౌడ స్పష్టం చేశారు. ఆ వేధింపుల బంధంలో ఉండలేక, తప్పనిసరి పరిస్థితుల్లోనే తాను విడాకులు తీసుకుని, మరింత స్థిరమైన కూటమిని (బీజేపీ) వెతుక్కోవాల్సి వచ్చిందని తన ప్రకటనలో వివరించారు. దశాబ్దాల తన రాజకీయ ప్రయాణంలో కాంగ్రెస్ వ్యవహరించిన తీరు వల్లే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆయన ఘాటుగా సమాధానమిచ్చారు. ప్రస్తుతం పాత మిత్రుల మధ్య సాగుతున్న ఈ "వైవాహిక" విమర్శలు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి.

# ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం

● ముగ్గురు చిన్నారులతో సహా 8 మంది మృతి ● విచారణకు ఆదేశించిన సీఎం



న్యూఢిల్లీ : దేశ రాజధాని దిల్లీలోని పాలం ప్రాంతంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఓ భవనంలో మంటలు చెలరేగి ఒకే కుటుంబానికి చెందిన ఎనిమిది మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై మేజిస్ట్రేట్ విచారణకు దిల్లీ సీఎం ఆదేశించారు.బుధవారం ఉదయం దిల్లీలోని పాలంలో ఉన్న నాలుగు అంతస్తుల భవనంలో ఈ అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే దిల్లీ ఫైర్ సర్వీస్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. సుమారు 30 ఫైర్ టెండర్లతో మంటలను అదుపులోకి తీసుకువచ్చి, సహాయక చర్యలు చేపట్టారు. మంటల వల్ల భవనం అంతా దట్టమైన పొగతో నిండిపోవడంతో పలువురు లోపల చిక్కుకున్నారు. రక్షణ సిబ్బంది సమయానికి స్పందించి అనేక మందిని బయటకు తీసుకువచ్చారు. పొగ కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురైన నలుగురిని ఆసుపత్రికి తరలించారు. భవనంలో మరికొందరు చిక్కుకుని ఉంటారన్న అనుమానంతో డ్రోన్ల సాయంతో అగ్నిమాపక దళాలు గాలింపు చర్యలు చేపట్టాయి.

**షార్ట్ సర్క్యూట్ కారణమా?** భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న కాస్మోటిక్స్ షాపులో ముందుగా మంటలు చెలరేగినట్లు పోలీసులు తెలిపారు. నిమిషాల వ్యవధిలోనే అవి పైఅంతస్తులకు వ్యాపించాయి. భవనంలో రసాయనాలు, బట్టలు నిల్వ ఉండటంతో ప్రమాద తీవ్రత పెరిగింది. ప్రాణభయంతో ఇద్దరు వ్యక్తులు భవనం పైనుంచి కిందకు దూకి తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ప్రాంతాన్ని ఖాళీ చేయించారు.




## నర్సాపూర్‌లో అక్రమ గోవుల రవాణా బట్టబయలు

● మూడు లారీలను అడ్డగించి పోలీసులకు అప్పగించిన హిందూ సంఘాలు ● కిక్కిరిసిన వాహనాల్లో ఊపిరాడక కొన్ని గోవులు మృతి ● 100కుపైగా పశువుల రక్షణ



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : అక్రమంగా ఆవులను, దూడలను తరలిస్తున్న మూడు వాహనాలను పట్టుకొని పోలీసులకు అప్పగించిన సంఘటన నర్సాపూర్ లో చోటు చేసుకుంది. బుధవారం ఉదయం తూప్రాన్ వైపు నుంచి సంగారెడ్డి వైపు మూడు లారీలలో అక్రమంగా గోవులను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో స్థానిక హిందు వాహిని, బిజెపి ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ తదితర హిందూ సంఘ నాయకులు స్థానిక చౌరస్తా వద్ద వాహనాలను అడ్డుకొని తనిఖీ చేయడంతో ఆవులు లేగ దూడలు ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు.
వారు ఘటన స్థలానికి చేరుకొని వాహనాలను ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోకి తరలించి అక్కడ విచారణ చేపట్టారు. అనంతరం బీరంగూడ గోశాలకు తరలించినట్లు తెలిసింది. అయితే మూడు వాహనాలలో సుమారు 100కు పైగా గోవులు, ఆవులు ఉన్నట్లు హిందూ సంఘ నాయకులు తెలిపారు. వాహనాలలో ఒకదానిపై ఒకటి కిక్కిరిసి ఆవులను దూడలను వేయడంతో వాటికి ఊపిరాడక అందులో కొన్ని అప్పటికే చనిపోయి ఉన్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న హిందూ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి చేరుకొని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఉగాది పురస్కారాలు

### కళారత్నలకు రాష్ట్ర గౌరవ కిరీటం

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని సాహిత్యం, కళలు, జర్నలిజం, సామాజిక సేవ రంగాల్లో విశిష్ట కృషి చేసిన 164 మందిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళారత్న (హంస),ఉగాది పురస్కారాలు–2026'కు ఎంపిక చేసింది.

శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక 'కళారత్న (హంస)' మరియు 'ఉగాది పురస్కారాలు–2026' విజేతల జాబితాను ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన వారికి ఈ అవార్డులు అందజేయనున్నారు. సాహిత్యం, కళలు, జర్నలిజం, సామాజిక సేవ వంటి విభిన్న రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని గుర్తిస్తూ మొత్తం 164 మందిని ఈ పురస్కారాలకు ఎంపిక చేశారు.

వీరిలో 40 మందికి కళారత్న (హంస) పురస్కారం, 124 మందికి ఉగాది పురస్కారాలు ప్రకటించినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ అవార్డుల ప్రదాన కార్యక్రమం ఉగాది పర్వదినం సందర్భంగా ఈ రోజు విజయవాడలోని అంబేద్కర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా జరగనుంది.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజేతలకు పురస్కారాలను అందజేయనున్నారు.పురస్కారాల ఎంపిక ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ఫిబ్రవరిలో దరఖాస్తులను ఆహ్వానించగా, 2 వేలకుపైగా దరఖాస్తులు అందాయి. ఎమ్మెల్సీ మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలోని ఎంపిక కమిటీ వాటిని సమీక్షించి తుది జాబితాను రూపొందించింది.

కళారత్న (హంస) పురస్కారం గ్రహీతలకు రూ.50 వేల నగదు, హంస ప్రతిమ, ప్రశంసాపత్రం అందజేస్తారు. ఉగాది పురస్కారం పొందిన వారికి రూ.10 వేల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం ఇవ్వనున్నారు. కళారత్న పురస్కార గ్రహీతలలో సాహిత్య రంగంలో మన్నవ సత్యనారాయణ (గుంటూరు), నాగభైరవ ఆదినారాయణ (ప్రకాశం), జర్నలిజంలో పప్పుల దేవదాస్ (గుంటూరు), సామాజిక సేవలో జాష్టి రంగారావు (పల్నాడు) వంటి ప్రముఖులు చోటు దక్కించుకున్నారు. పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో ప్రతిభావంతుల సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం ఈ పురస్కారాలను ప్రకటించడం విశేషంగా నిలిచింది.

## బీజేపీ కార్యకర్తల విజయం

### దేవకి వాసుదేవరావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భూదాన్ భూములపై హైకోర్టు ఇచ్చిన తీర్పు అణగారిన పేదల విజయమని, కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి ఇది చెంపపెట్టు అని బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు పేర్కొన్నారు. హైకోర్టు వెలువరించిన తీర్పుపై ఆయన స్పందిస్తూ, బాధితులకు న్యాయం చేసిన న్యాయస్థానానికి కృతజ్ఞతలు తెలిపారు.
వెలుగుమట్లలో పేదల ఇళ్లను అక్రమంగా కూల్చివేసిన నాటి నుండి భారతీయ జనతా పార్టీ బాధితుల పక్షాన నిలిచిందని వాసుదేవరావు గుర్తుచేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు, ఎంపీ ఈటల రాజేందర్, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ లు స్వయంగా సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితులకు అండగా నిలిచారు.

అదేవిధంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎప్పటికప్పుడు స్థానిక సమస్యలను తెలుసుకుంటూ, "నేనున్నాను" అని భరోసా కల్పిస్తూ బాధితులకు భరోసా కల్పించారు.

క్షేత్రస్థాయిలో బిజెపి చేసిన ఉధృత పోరాటాల ఫలితంగానే బాధితులకు న్యాయం జరిగిందని దేవకి వాసుదేవ రావు స్పష్టం చేశారు. భూదాన్ భూముల్లో ఇళ్లు కోల్పోయిన వారందరికీ తిరిగి ఇళ్లను నిర్మించి ఇవ్వాలని, వారికి ఇంటి స్థలంతో పాటు ఇళ్లను మంజూరు చేయాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మార్వో, ఆర్డీవో మరియు జిల్లా కలెక్టర్లు కోర్టు తీర్పును అనుసరించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలన్నారు.

## మదనపల్లె ఫైల్స్ దహనం కేసులో ఇద్దరి అరెస్టు

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : మదనపల్లె ఆర్డీవో కార్యాలయంలో దస్త్రాల దహనం ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి పీఏ మునితుకారాం, ఆయన ప్రధాన అనుచరుడు వి. మాధవరెడ్డిని సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు.చంద్రగిరి మండలం పనపాకం టోల్‌ప్లాజా వద్ద ఈ ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. నాయకులతో కలిసి కాఫీ తాగేందుకు వచ్చిన సమయంలో సీఐడీ బృందం వారిని గుర్తించి అరెస్టు చేసింది. తిరుపతి సీఐడీ డీఎస్పీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆపరేషన్‌లో వారిని పట్టుకుని తిరుపతిలోని సీఐడీ కార్యాలయానికి తరలించారు.
**గత పూర్వ పరిణామాలు** : గత ఏడాదిమదనపల్లె ఆర్డీవో కార్యాలయంలో ముఖ్యమైన భూ సంబంధిత దస్త్రాలు అనుమానాస్పదంగా దగ్ధం కావడం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటన వెనుక భూవివాదాలు, అక్రమాలు ఉన్నాయన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. దహనం అయిన ఫైల్స్‌లో కీలక రికార్డులు ఉండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ ఘటనపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించి, సమగ్ర దర్యాప్తు కోసం సీఐడీకి కేసును బదిలీ చేసింది. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఫోరెన్సిక్ బృందం సాక్ష్యాలను సేకరించగా, కావాలనే దస్త్రాలను తగలబెట్టినట్లు ప్రాథమికంగా నిర్ధారించింది.దర్యాప్తులో భాగంగా పలువురు అనుమానితులను ప్రశ్నించిన సీఐడీ అధికారులు, కాల్ డేటా, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా మునితుకారాం, మాధవరెడ్డి పాత్రను గుర్తించారు. ఈ నేపథ్యంలో వారిపై కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.ప్రస్తుతం అరెస్టు చేసిన ఇద్దరిని విచారిస్తున్న సీఐడీ అధికారులు, ఈ కేసులో మరికొందరి ప్రమేయం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. దస్త్రాల దహనం వెనుక ఉన్న అసలు కారణాలు, కుట్ర కోణంపై లోతైన దర్యాప్తు కొనసాగుతోంది. త్వరలోనే మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# సేవా స్ఫూర్తికి ఉగాది పురస్కార సత్కారం

● ఉగాది పర్వదినం సందర్భంగా ఈ రోజు అవార్డుల ప్రదానం ● పోలీసు, అగ్నిమాపక తదితర విభాగాలకు సేవా పతకాల వెల్లువ ● పోలీసు శాఖలోనే 495 మందికి వివిధ రకాల పతకాలు ప్రకటించిన ప్రభుత్వం ● అగ్నిమాపక, విజిలెన్స్, ఎస్పీఎఫ్ విభాగాల అధికారుల సేవలకు ప్రత్యేక గుర్తింపు ● డీఎస్పీ మధుసూదన్‌కు మహోన్నత సేవా పతకం, గిరిబాబుకు ఉత్తమ సేవా పతకం ● నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులు మీదుగా పురస్కారాలు ప్రదానం

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణలో అహర్నిశలు కృషి చేస్తున్న భద్రతా బలగాల సేవలను గౌరవిస్తూ ఉగాది సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక మంది అధికారులకు వివిధ కేటగిరీలలో సేవా పతకాలను ప్రకటించింది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం పోలీసు, అగ్నిమాపక శాఖ, విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్ ) విభాగాల్లో పనిచేస్తున్న అధికారులకు సేవా పతకాలను ప్రకటించింది. ఈ పతకాలు విధి నిర్వహణలో వారు అందించిన అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా ఇవ్వనున్నారు. రాష్ట్రంలో ప్రజల సురక్షిత జీవనానికి, శాంతి, నియమాల అమలు, అత్యవసర పరిస్థితుల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ అధికారుల సేవలను ప్రభుత్వం గుర్తించి, వారి కృషికి గౌరవంగా ఈ పతకాలు ప్రకటించడం ఎంతో ప్రాముఖ్యత కలిగిస్తుంది.
**సేవా పతకం ప్రకటించిన ప్రభుత్వం** : పోలీసు శాఖలో 38 మంది అధికారులకు ముఖ్యమంత్రి శౌర్యపతకం, ఏడుగురు అధికారులకు మహోన్నత సేవా పతకం, 72 మంది అధికారులకు ఉత్తమ సేవా పతకం, 60 మంది అధికారులకు కఠిన సేవా పతకం, 318 మంది అధికారులకు సేవా పతకం ప్రకటించబడింది. ఈ పతకాలు వారి ధైర్యం, నిబద్ధత, అంకితభావం ప్రజల సేవలో చూపిన విశిష్ట ప్రతిభకు గుర్తింపుగా అభివర్ణిస్తాయి. పోలీసు శాఖలోని ప్రతి అధికారికి, వారి సేవలు ప్రజల జీవితాల్లో సురక్షిత వాతావరణాన్ని కల్పించడంలో ఎంత ముఖ్యమో ఈ పతకాలు స్పష్టం చేస్తున్నాయి. అగ్నిమాపక శాఖలో కూడా ఆరుగురు అధికారులకు ఉత్తమ సేవా పతకం, 50 మంది అధికారులకు సేవా పతకం ప్రకటించారు. అగ్నిమాపక శాఖలో పనిచేస్తున్న అధికారులు అగ్నిప్రమాదాలు, సహాయక చర్యలు , ఇతర అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించి ప్రజల ప్రాణాలను రక్షించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. వారి సేవలకు ఈ గుర్తింపు మరింత ఉత్సాహాన్ని అందిస్తుంది. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ విభాగంలో ఇద్దరు అధికారులకు మహోన్నత సేవా పతకం, ఐదుగురు అధికారులకు ఉత్తమ సేవా పతకం, 20 మంది అధికారులకు సేవా పతకం ప్రకటించారు. ఈ విభాగం అవినీతి నిరోధక చర్యలు, నియమాల అమలు, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధానంలో కీలక పాత్ర పోషిస్తోంది. వారి విధులలో చూపిన అంకితభావం, నిష్ఠకు ఈ పతకాలు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ఎస్పీఎఫ్ విభాగంలో ఆరుగురు అధికారులకు ఉత్తమ సేవా పతకం, 26 మందికి సేవా పతకం వరించింది. ముఖ్యమంత్రి భద్రతా బాధ్యతలతో కూడిన ఈ విభాగం సిబ్బంది తీవ్ర భద్రతా పరిస్థితులలో కూడా నిబద్ధతతో పని చేస్తూ, ముఖ్య నాయకుల సురక్షిత నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ మేరకు హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య భద్రతాధికారిగా , సీఎం స్పెషల్



సెక్యూరిటీ గ్రూప్ డిప్యూటీ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న డీఎస్పీ కె.మధుసూదన్‌కు మహోన్నత సేవా పతకం లభించింది. 1996లో ఎస్సైగా విధుల్లో చేరిన మధుసూదన్ అంచెలంచెలుగా డీఎస్పీ స్థాయికి ఎదిగారు. 2019 నుంచి చంద్రబాబు వద్ద సీఎస్‌వోగా విధులు నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఆయనకు ఈ పతకం లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు వాహన శ్రేణిలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న ఏఆర్ ఎస్సై ఏవీఎస్ గిరిబాబుకు ఉత్తమ సేవా పతకం లభించింది. 1990లో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధుల్లో చేరిన గిరిబాబు ప్రస్తుతం ఏఆర్ ఎస్సైగా ఉన్నారు. 15 ఏళ్లుగా చంద్రబాబు వాహన శ్రేణిలో డ్రైవర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ పతకాలు పోలీసు, అగ్నిమాపక, విజిలెన్స్ ఎస్పీఎఫ్ విభాగాల అధికారుల జీవితాల్లో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తాయి. ప్రజల శాంతి, భద్రతకు వారు పని చేస్తూ, మరింత ఉత్తమ సేవలు అందించేలా ఈ ప్రోత్సాహంగా మారుతుంది.

# లాంగ్ వీకెండ్.. భారీగా పెరిగిన ట్రావెల్స్ బస్సుల ఛార్జీలు



● వరుస సెలవులు కావడంతో మళ్లీ పట్టణాలన్నీ పల్లెలకు క్యూ ● తెలుగువారి పండుగ ఉగాది, రంజాన్‌కు కలిసి వచ్చిన సెలవులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వరుస సెలవులు వచ్చాయంటే చాలు.. పట్టణాల్లో ఉండే ఉద్యోగులంతా కుటుంబాలతో సహా సొంతూరికి వెళ్తున్నారు. ఇదే అదనుగా భావిస్తున్న ట్రావెల్స్ బస్సుల యాజమాన్యాలు వాటి ఛార్జీలను ఊహకందనంతగా పెంచేస్తున్నాయి. మార్చి 19న ఉగాది, 21న రంజాన్, 22 ఆదివారం, మధ్యలో శుక్రవారం సెలవు పెట్టుకుంటే.. నాలుగురోజులు పండుగలకు ఇంటికి వెళ్లాలని చాలామంది ప్లాన్ చేసుకున్నారు.
అయితే అందుబాటులో ఉండే రైళ్లు, బస్సులన్నీ ఫుల్ అవ్వడంతో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులే దిక్కవుతున్నాయి. కానీ.. వాటి ఛార్జీలు చూస్తే.. ఇంటికి వెళ్లకుండా ఉండటమే బెటరని ఆగిపోతున్నారు. ఉదాహరణకు బెంగళూరు నుంచి హైదరాబాద్ కు ప్రైవేట్ ట్రావెల్స్ కనీస బస్ ఛార్జీ రూ.1500 నుంచి రూ.2000 వరకూ ఉంటుంది. కానీ.. వరుస సెలవులు కావడంతో కొన్ని ట్రావెల్స్ బస్సులు ఛార్జీలను డబుల్ కంటే ఎక్కువ చేశాయి. 3 స్టార్ రేటింగ్ ఉన్న నాన్ ఏసీ స్లీపర్ బస్సు ఛార్జీ ఒకరికి రూ.5700 ఉండగా.. మైత్రి టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్సు నాన్ ఏసీ స్లీపర్ ఒకరికి రూ.4999 గా చేసింది. కొత్తగా వచ్చిన షాహీన్ హాలిడేస్ ఏసీ స్లీపర్ బస్సు ఛార్జీ ఒకరికి రూ.5319 గా పెట్టింది. ఈ ఛార్జీలు చూసిన ప్రయాణికులు సొంతూరికి వెళ్లడం కంటే అక్కడే ఉండటం మేలని భావించి.. తమ ప్లాన్స్ ను రద్దు చేసుకుంటున్నారు. క్రిస్మస్, సంక్రాంతి, దసరా పండుగల సమయాల్లో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల ఛార్జీలు పెంచితే చర్యలు తీసుకుంటామని చెప్పే అధికారులు.. ఇలా లాంగ్ వీకెండ్స్ వచ్చినపుడు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక హైదరాబాద్ నుంచి విజయవాడ, గోదావరి జిల్లాల వైపు వెళ్లే ట్రావెల్స్ బస్సుల ఛార్జీలు కూడా స్వల్పంగా పెరిగినట్లు ప్రయాణికులు చెప్తున్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి

● వారికి సకాలంలో వేతనాలు చెల్లించాలి ● అసెంబ్లీ మీడియా పాయింట్‌లో బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్‌కు ఉద్యోగ భద్రత కల్పించండని, వారికి సకాలంలో వేతనాలు చెల్లించండని బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రి పసల్ భీమా యోజన రాష్ట్రంలో వర్తించిక ప్రమాదం జరిగినపుడు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆరో?పించారు, బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రధానంగా ఉద్యోగ భద్రత లేకపోవడం, తక్కువ వేతనాలు ఇవ్వడం, అది కూడా సకాలంలో జీతాలు అందడం లేదని ఆరోపించారు. పక్క రాష్ట్రమైన ఏపీ లో కార్పొరేషన్ ఏర్పాటు చేశారని, తెలంగాణలోనూ వెంటనే వారికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కు సూచిస్తున్నామన్నారు. ఇక్కడ ఎందుకు ఏర్పాటు చేయడం లేదో సమాధానం ఇవ్వాలన్నారు. బోగస్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను గుర్తించినా , అలాగే రూ. కోట్ల రూపాయలు స్కాం అయినా వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. వీరికి నగదు రహిత హెల్త్ పాలసీ పై ప్రభుత్వం సరైన విధానంతో ముందుకు పోవడం లేదన్నారు, కాంగ్రెస్ రెండేళ్ల పాలనాలోనూ చాలా మంది రైతులకు రైతు భరోసా అందడం లేదని , కేవలం ప్రభుత్వం రియల్ దందా గా వాడుతున్నారని మండిపడ్డారు. రైతులకు రుణ మాఫీ కాలేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం పీఎం ఆవాస్ యోజన కింద ఇల్లు కట్టుకుంటే గ్రామాల్లో రూ. 75 వేలు పట్టణంలో అయితే రూ.1. 50 లక్షలు ఇస్తుందన్నారు. పీఎం ఆవాస్ యోజన స్కీమును రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లలో కలిపిందని, ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం మన తెలంగాణ రాష్ట్రంలో పీవీఎం ఆవాస్ యోజన కింద 3,86,662 ఇండ్లకు గాను రూ.6426 కోట్లను మంజూరు చేసిందని ఎంఎల్‌సీ అంజిరెడ్డి గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ. 6 వేల కోట్లను ఇందిరమ్మ స్కీం లో కలుపుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇటీవలే రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం పీఎం ఆవాస్ యోజన కింద తెలంగాణలో మరో 18 ఇండ్లకు రూ. 260 కోట్లను మంజూరు చేసిందన్నారు. ఈ లెక్కన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్ని ఇండ్లను కడుతుందో ప్రజలకు చెప్పాలన్నారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, కాంగ్రెస్ సర్కారు పేదల ఇండ్లను కూల్చడంలో ఉన్న శ్రద్ధ కట్టించడంలో ఎందుకు లేదని ఆయన ఆరోపించారు. తెలంగాణ లో పసల్ బీమా యోజన ను వర్తింపజేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేజి నెంబర్ 24 లో పెట్టిన ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి స్థలం తో పాటు ఐదు లక్షలు ఆర్థిక సాయం ఇస్తామని హామీ ఇచ్చిందని, దానిని అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లను రేషన్ కార్డుతో ముడిపెట్టిందని, ఇది అన్యాయం అన్నారు. జనవరి 2025 లో 40 లక్షల కొత్త రేషన్ కార్డులను ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటి వరకు ఎంతమందికి రేషన్ కార్డులు ఇచ్చిందో సమాధానం చెప్పాలని
బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి డిమాండ్ చేశారు.

## మరో రెండు రోజులు వడగండ్ల వానలు

● పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్
● కామారెడ్డి, సిద్దిపేట, జనగాం జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్
● ఉరుములతో కూడిన మోస్తరు వర్ష సూచన!



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఎండలతో అల్లాడిపోతున్న తెలంగాణ ప్రజలకు ఒక్కసారిగా మారిన వాతావరణం కాస్త ఉపశమనాన్ని కలిగిస్తుంది. కానీ రైతులకు మాత్రం తీరని నష్టాలను తెచ్చిపెట్టింది. ఈ క్రమంలో వాతావరణ శాఖ మరో అలర్ట్ జారీ చేసింది. ఆకాశంలో కొనసాగుతున్న ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా రాబోయే మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ముఖ్యంగా కామారెడ్డి, సిద్దిపేట, జనగాం జిల్లాలో వడగండ్ల వాన కురిసే అవకాశం ఉన్నందున ఆ జిల్లాలకు అధికారులు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేశారు. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, గంటకు 40–50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించారు.
వేసవి తాపం కారణంగా ఏర్పడే క్యుములోనింబస్ మేఘాల వల్ల ముఖ్యంగా సాయంత్రం సమయాల్లో వర్ష తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ నిపుణులు తెలిపారు. ఈ అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 3 నుండి 4 డిగ్రీల వరకు తగ్గి ఎండల నుంచి ఉపశమనం లభించనుంది. అయితే, ఉరుములు మెరుపుల సమయంలో ప్రజలు చెట్ల కింద లేదా విద్యుత్ స్తంభాల వద్ద ఉండవద్దని, రైతులు తమ పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కూడా ఆకాశం మేఘావృతమై ఉండి, సాయంత్రం వేళల్లో చిరుజల్లులు పడే అవకాశం ఉంది.

# బీసీల ఐక్యతే అభివృద్ధికి మూలం

● రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీలంతా ఐక్యం కావాలి ● బీసీ ప్రజా ప్రతినిధుల సమావేశంలో బీసీ నేతల వెల్లడి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ సమస్యల పరిష్కారం కోసం రాజకీయ పార్టీలకతీతంగా బీసీ ప్రజా ప్రతినిధులు ఐక్యంగా కృషి చేయాలని, ప్రస్తుతం జరిగే బడ్జెట్ సమావేశాలలో చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ సాధించడానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. బుధవారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీసీ ప్రజాప్రతినిధుల గెట్ టు గెదర్ కార్యక్రమం జరిగింది, బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకటి శ్రీహరి, శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, మకన్ సింగ్ ఠాకూర్, మాజీ ఎంపీ వి హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తదితరులు పాల్గొన్నారు.
బీసీ ప్రజా ప్రతినిధుల సమావేశానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని బీసీమంత్రులు పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరిలు వెల్లడించారు, బీసీ బడ్జెట్ పెంపు బీసీ సబ్ ప్లాన్ సాధన కోసం మంత్రులుగా కాకుండా బీసీ బిడ్డలుగా సాధించడానికి కృషి చేస్తామని వారు తెలిపారు. అనంతరం జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు అభివృద్ధి చెందాలంటే చట్టబద్ధమైన సబ్ ప్లాన్ ఒక్కటే పరిష్కార మార్గమని ఆయన తెలిపారు, ఎస్సీ ఎస్టీలకు ఏ విధంగానైతే సబ్ ప్లాన్ ఉన్నది బీసీలకు కూడా అలాగే సబ్ ప్లాన్ ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే చట్టం తీసుకురావాలని ఆయన కోరారు పక్కన ఉన్న తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో బీసీ సబ్ ప్లాన్ చట్టం అమలులో ఉన్నదని బడ్జెట్లో కూడా నిధులు అధికంగా కేటాయిస్తున్నారని ఆయన తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో కూడా ఏపీ తరహాలో సబ్ ప్లాన్ చట్టం తీసుకువచ్చి, విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కావని అసెంబ్లీలో చట్టం చేశారు రాష్ట్ర బడ్జెట్లో కూడా 42 శాతం నిధుల తో బీసీ సబ్ ప్లాన్ చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ సబ్ ప్లాన్ సాధన కోసం త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కలుస్తామని జాజుల తెలిపారు.
ఈ సమావేశంలో, మడత వెంకట్ గౌడ్, కోలా జనార్దన్, కనకాల శ్యాంకుర్మా, ఈ నిరంజన్, ఏం చంద్రశేఖర్ గౌడ్, పిట్ల శ్రీధర్, కే వీరస్వామి, ఈడిగ శ్రీనివాస్ గౌడ్, నరసింహ నాయక్, గూడూరు భాస్కర్, ఉదయనేత, శ్రావణి, సత్యం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### నిన్ను చంపేస్తాం.. రాజాసింగ్‌కు ఆగంతకుల బెదిరింపు..

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు ప్రాణహాని తలపెట్టేలా బెదిరింపు లేఖ రావడం భాగ్యనగరంలో తీవ్ర కలకలం రేపుతోంది. గతంలో కూడా ఆయనకు పలుమార్లు అంతర్జాతీయ నంబర్ల నుంచి, సోషల్ మీడియా ద్వారా బెదిరింపులు వచ్చినప్పటికీ, ఈసారి తేదీని (ఈనెల 27) స్పష్టంగా పేర్కొంటూ లేఖ రావడం చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## బాబాయిని చంపిన అబ్బాయిలకు జైలు ఖాయం

### - శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితులను కాపాడేందుకు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన బృందం చేస్తున్న ప్రయత్నాలను చూసి రాష్ట్ర ప్రజలు అసహ్యించుకుంటున్నారని శాసన మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "బాబాయ్‌ని అత్యంత పాశవికంగా చంపేసిన అబ్బాయిలకు త్వరలోనే జైలు శిక్ష పడుతుంది" అని ఆమె జోస్యం చెప్పారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కడప ఎంపీ అవినాశ్ రెడ్డి ఇటీవల నిర్వహించిన ప్రెస్ మీట్ మొత్తం తాడేపల్లి ప్యాలెస్ రాసిన స్క్రిప్ట్ ప్రకారమే సాగిందని అనురాధ విమర్శించారు. "కడప ఎంపీ సీటు కోసమే వివేకా హత్య జరిగిందని జగన్ సొంత చెల్లెలు వైఎస్ షర్మిల సీబీఐకి వాంగ్మూలం ఇచ్చారు. దీనిపై జగన్ గానీ, అవినాశ్ గానీ ఎందుకు నోరు మెదపడం లేదు? న్యాయం కోసం పోరాడుతున్న సునీతమ్మపై కుట్రలు చేయడం సిగ్గుచేటు" అని మండిపడ్డారు. హత్య జరిగిన రోజు చోటుచేసుకున్న పరిణామాలను అనురాధ గుర్తుచేశారు. "ఆ రోజు సాక్షి ఛానల్‌లో రెండు గంటలకోసారి వార్త మార్చారు. గుండెపోటుతో మొదలుపెట్టి, చివరకు హత్య అని తేల్చారు. ఇదంతా జగన్ డైరెక్షన్‌లోనే జరిగింది. తెల్లవారుజామున 5 గంటలకే హత్య విషయం జగన్‌కు తెలిసినా, ఆయన నింపాదిగా 8 గంటల పాటు కారులో ప్రయాణించారు. ఆ ప్రయాణ సమయంలోనే 'రక్తం తుడిచేయండి, కుట్లు వేయండి' అని ఫోన్‌లో ఆదేశాలు ఇచ్చింది నిజం కాదా?" అని ఆమె నిలదీశారు. ప్రతిపక్ష నేతగా సీబీఐ విచారణ కోరిన జగన్, ముఖ్యమంత్రి అయ్యాక వద్దనడం ఆయన ద్వంద్వ నీతికి నిదర్శనమన్నారు. సీబీఐ అరెస్టు నుంచి తప్పించుకోవడానికి అవినాశ్ రెడ్డి కర్నూలు ఆసుపత్రిలో దాక్కోవడాన్ని రాష్ట్ర ప్రజలు చూశారని అనురాధ పేర్కొన్నారు. కేసును నీరుగార్చేందుకు స్వయంగా జగనే, చనిపోయిన వివేకానంద రెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడటం అత్యంత దారుణమని అన్నారు. "అవినాశ్ రెడ్డి చెప్పినట్టు ఇది 'మర్డర్ ఫర్ గెయిన్' కాదు, ఇది 'మర్డర్ ఫర్ వైసీపీ పొలిటికల్ గెయిన్'. వైసీపీ రాజకీయ లబ్ధి కోసమే ఈ హత్య జరిగింది" అని ఆమె విమర్శించారు. ఎన్ని కుట్రలు పన్నినా సునీతకు న్యాయం జరిగి తీరుతుందని, హత్య వెనుక సూత్రధారులు, సాక్ష్యాలు తారుమారు చేసిన వారు ఎంతటి వారైనా శిక్ష అనుభవించక తప్పదని అనురాధ హెచ్చరించారు.

## తెలంగాణ శాసనసభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా మూసీ నది ప్రాజెక్ట్‌పై తీవ్ర చర్చ జరిగింది. మూసీ పేరిట దోపిడీ జరుగుతోందంటూ సభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. 'మూసీ ప్రాజెక్టుకు మేం వ్యతిరేకం కాదు.. ప్రాజెక్ట్ పేరుతో జరుగుతున్న దోపిడీకి మాత్రమే వ్యతిరేకం. ఆ దోపిడీకి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాం' అని కేటీఆర్ స్పష్టం చేశారు. డీపీఆర్ లేదని ఎండీ చెప్పారని, కానీ ప్రభుత్వం ఉందని చెబుతోందని ఆరోపించారు. పేదవాళ్లపై ప్రేమను ఒలకబోస్తున్నారని మాజీ మంత్రి అన్నారు. వెలుగుమట్లలో పేదల ఇళ్లను కూల్చేశారంటూ మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. 'డీపీఆర్ తయారైందని ఎండీ నరసింహారెడ్డి స్పష్టంగా చెప్పారు. కేటీఆర్ సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. మూసీపై బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి లేదు' అని మంత్రి ఆరోపించారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు. 'వెలుగుమట్లపై సమగ్రంగా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వెలుగుమట్లపై దమ్ముంటే చర్చకు రావాలి' అంటూ సవాలు విసిరారు.

## ఎంపీ పుట్టా మహేశ్ అంశంపై స్పందించిన సీఎం రేవంత్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో ఎంపీ పుట్టా మహేశ్‌కి స్టేషన్ బెయిల్ వ్యవహారంలో తమ ప్రమేయం లేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ డ్రగ్స్ కేసు త్వరితగతిన విచారించడానికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం సీఎం రేవంత్ విలేకర్లతో మాట్లాడారు. 2028లో తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరగవన్నారు. 2029లో జమిలి ఎన్నికలు జరుగుతాయని ఆయన జోస్యం చెప్పారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు ముందే వస్తే తనకూ సంతోషమేనని పేర్కొన్నారు. అంతకు ముందు పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజ్యసభకు ఇటీవల ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని వారికి పరిచయం చేశారు. ఈ పర్యటనలో రేవంత్‌తో పాటు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఉన్నారు. పార్లమెంట్‌లో వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా సీఎం రేవంత్ రెడ్డి, ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వారిరువురు ఒకరినొకరు పలకరించుకున్నారు.



# తెలుగువారి కొత్త సంవత్సరాది

# యుగాది

## యుగయుగాలుగా ఆచారిస్తున్న పండుగ

## జీవిత పరమార్ధం వివరించే షడ్రుచులు

## నేటి నుంచి శ్రీ పరాభవ నామ సంవత్సర ఆరంభం

**ప్రకృతి పచ్చని చీర కట్టుకున్న వసంత కాలంలో.. కోయిల కుహు కుహూ రాగాల మధ్య ఆనందోత్సాహాలతో, సంప్రదాయబద్ధంగా జరుపుకొనే పండుగ ఉగాది. అడుగడుగునా తెలుగువారి సంప్రదాయ రీతులు ప్రతిబింబిస్తూ కొత్త సంవత్సరం ఆరంభానికి స్వాగతం పలుకుతుంది ఈ ఉగాది పండుగ. ప్రతియేటా చైత్ర శుద్ధ పాడ్యమి రోజున ఉగాది పండుగ జరుపుకుంటారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగను ఎంతో ఘనంగా జరుపుకుంటారు. అయితే ఈ ఉగాది పండుగ వెనుక అనేక పురాణ కథలు ఉన్నాయని చెబుతారు పండితులు. ప్రకృతి పరంగా కూడా ఎన్నో నిగూఢ విశేషాలు దాగి ఉన్నాయి. 2026 మార్చి 19వ తేదీ గురువారం రోజు మరో కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతోన్న శుభవేళ ఉగాది పండుగ వెనుక విశేషాలేంటో తెలుసుకుందాం..**

ఉగాది అంటేనే తెలుగు వారి పండుగ. నూతన తెలుగు సంవత్సరం ఈ ఉగాది రోజు నుంచే ప్రారంభ మవుతుంది. కాబట్టి ఉగాది పండుగ తెలుగు వారి పండుగగా గుర్తింపు తెచ్చుకుంది. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున జరు పుకునే ఈ పర్వదినానికి ఎంతో ప్రాము ఖ్యత ఉంది. తెలుగు నూతన సంవత్స రంలో రాశిఫ లాలు, గ్రహస్థి తుల గురించి తెలుసుకొని శాంతిపూ జలు, హోమాలు లాంటివి జరిపించుకొని సుఖశాం తులతో ఉండేందుకు పంచంగ శ్రవణం చేస్తారు. మరికొన్ని రోజుల్లో శ్రీ విశ్వావసు నామ సంవత్సరా నికి ముగింపు పలికి శ్రీ పరాభవ నామ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో ఉగాది చరిత్ర గురించి ఇప్పుడు తెలుసుకుందాం.


వసంత ఋతువు ప్రారంభంలో వచ్చే ఉగాది సమయంలో ప్రకృతి కొత్త రంగులు దాల్చుతుంది. పాత ఆకులు రాలిపోయి చెట్లు కొత్తగా చిగురించే సమ యం ఇదే. ప్రకృతి అంతా కొత్త అందాలతో కళకళలా డే ఈ కాలం మనుషుల జీవితాల్లో కూడా కొత్త ఆశ లు, కొత్త ఆరంభాలకు సంకేతంగా నిలుస్తుందని ఆయన తెలిపారు. అందుకే ఉగాదిని కొత్త జీవితానికి ప్రతీకగా భావిస్తారని చెప్తారు.

### బ్రహ్మ జగత్తును సృష్టించిన రోజు ఉగాది!

పూర్వం సోమకుడనే రాక్షసుడు ఉండేవాడట. ఈ రాక్షసుడు బ్రహ్మ నిద్రపోతున్న సమయంలో వేదాలను దొంగిలించాడట. అయితే ఆ వేదాలను తిరిగి తీసుకు రావడానికి శ్రీమహావిష్ణువు మత్స్యావతారం ఎత్తి సోమకుడనే రాక్షసుడిని సంహరించి ఆ వేదాలను తిరిగి బ్రహ్మకు అందజేశాడట. ఆ సమయంలోనే చైత్రమాసే జగద్బ్రహ్మా ససర్జ ప్రథమే.. అంటూ చైత్రమాసంలో మొదటి రోజైన శుద్ధ పాడ్యమి రోజున ఈ సకల జగత్తును బ్రహ్మ సృష్టించాడట. అదే ఈ యుగానికి ఆదిగా.. యుగాదిగా.కాలక్రమంలో ఉగాదిగా మారి పండుగగా జరుపుకుంటున్నామని పండితులు చెబుతారు. అంతే కాకుండా కృష్ణావతారం పరిసమాప్తి అయిన చైత్రమాసం శుద్ధ పాడ్యమి రోజునే ద్వాపర యుగం ముగిసి కలియుగం ప్రారం భమైందని కూడా పేర్కొంటారు. కలియుగం ఆరంభం జరిగిన ఈ రోజునే ఉగాది పండుగగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందట.

### ఖగోళ శాస్త్రం పరంగా కూడా కొత్త ఏడాదికి ఆరంభం

ఏడాదిలో ఉన్న 365 రోజుల్లో ఒక రోజుకు మాత్రం రాత్రి, పగలు సమానంగా ఉంటాయట. ఆరోజు తర్వాత వచ్చే తొలి పాఢ్యమిని ఉగాదిగా జరుపుకుం టారు. అంతే కాకుండాభారతీయ తొలి ఖగోళ శాస్త్రవేత్త ఆర్యభట్ట కూడా ఈ చైత్ర శుద్ధ పాద్య మి రోజు భూమి పైకి సూర్యకిరణాలు ప్రసరించడంతో కొత్త ఏడాది ప్రారంభం అవుతుందని పేర్కొన్నారట. అలాగే.. మరో ప్రాచీన ఖగోళ శాస్త్రవేత్త అయిన వరాహమిహిరుడుతాను రూపొందించిన పంచాంగాన్ని ఈ చైత్ర శుద్ధ పాడ్యమి రోజే ప్రజలకు అంకితం ఇచ్చారట.



### ప్రకృతి అంతా పచ్చదనంతో..

తెలుగు వాళ్లు రుతువులను అనుసరించి పండుగలను జరుపుకుంటారు. ఉగాది కూడా రుతువు ఆధారంగా జరుపుకునే పండుగే. ఆకురాలే కాలం శిశిర రుతువు నుంచి ఆకులు చిగురించే వసంత రుతువులోకి అడుగుపెట్టే రోజున ఉగాది పండుగ జరుపుకుంటారు. వసంతం వచ్చే వరకు ఎండిన మోడుల్లా కనిపించిన చెట్లు లేలేత చిగుళ్లతో చిగురు తొడగడం ప్రారంభిస్తాయి. ప్రకృతి అంతా పచ్చదనంతో మరింత శోభను సంతరించుకుంటుంది. అలాగే రుతువుల మార్పు వల్ల వ్యాధులు విజృంభించే అవకాశం ఉంది కాబట్టి వాటిని తట్టుకునేలా ఉగాది పచ్చడి సేవిస్తారు.

### ఉగాది పచ్చడికి కూడా ప్రత్యేకమైన అర్థం

ఉగాది సందర్భంగా తయారు చేసే ఉగాది పచ్చడికి కూడా ప్రత్యేకమైన అర్థం ఉందన్నది విజ్ఞులు వివరించారు. ఈ కాలంలో ప్రకృతిలో లభించే చింతపండు, మామిడి కాయలు, చెరుకు గడలు, మిరపకాయలు, మిరియాలు వంటి పదార్థాలతో పచ్చడిని తయారు చేస్తారు. ఈ పచ్చడిలోని షడ్రుచులు మన జీవితంలోని సుఖదుఃఖాలను సూచిస్తాయని ఇవి . ఆనందం, బాధ, ఆశ్చర్యం, కోపం, భయం, ఆశ వంటి అనేక అనుభూతులు జీవితంలో ఉంటాయని, వాటిని సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఉగాది పచ్చడి అందిస్తుందని పెద్దలు చెప్తారు.

### రైతుల ఏరువాక

రైతు కుటుంబాలకు ఉగాది పండుగ మరింత ప్రత్యేకమైన ఆనందాన్ని తీసుకువస్తుందన్నది దైవజ్ఞులు చెపుతారు. రైతులు తమ జీవనాధారమైన వ్యవసాయా ని s ° శ్రీకారం చుట్టే రోజు కూడా ఉగాదే అని దైవజ్ఞులు చెపుతారు. రైతులు "ఏరువాక" అనే సంప్రదాయాన్ని ఆచరిస్తారు. తమ పంట లు సమృద్ధిగా పండాలని, భూమాత కరుణతో మంచి దిగుబడి రావాలని కోరుకుంటూ రైతులు ఉగాది రోజున పొలంలోకొత్తగాఏరువాకును ప్రారం భిస్తా రు.. ఉగాది రోజున శుభము హూ ర్తంలో రైతులు తమ పొలాలకు వెళ్లి భూమిని తల్లిగా భావించి ప్రత్యేక పూజలు చేస్తారు. కొందరు రైతులు బంగారపు వస్తువు తో భూమిని తాకిస్తూ ఏరు దున్నడం ద్వారా కొత్త వ్యవసాయ పనులకు శ్రీకారం చుడతారని చెప్పా రు. భూమాత ఆశీస్సులతో తమ కుటుంబాలు సుఖసంతో షాలతో ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థిస్తారు. రైతు కుటుంబ సభ్యులందరూ కలిసి పొలా నికి వెళ్లి అక్కడే చద్దన్నం తింటూ ఆనందోత్స వాలు జరుపుకుంటారు . ఇల్లు ఉన్నా కూడా భూమే అసలు ఆస్తి అని భావించే రైతులు భూమిని ఎంతో గౌరవంతో పూజిస్తారు. వ్యవసాయానికి తొలి అడుగు అయిన ఏరుపూత కార్యక్రమాన్ని ఉగాది రోజున నిర్వహించ డం చాలా కాలంగా కొనసాగుతున్న రైతుల సంప్రదాయం. ఉగాదికాలం ప్రకృతి పునర్జన్మను సూచించే సమ యమిది.

ప్రధానంగా చెట్లు కొత్తగా చిగురిం చినట్లే మనుషుల జీవితాలు కూడా కొత్త ఆశలు, కొత్త సంకల్పాలతో ముందుకు సాగాలని ఈ పండుగ సందేశం తెలుగుసంస్కృతి, సంప్రదాయా లను ప్రతిబిం బించే ఈ పండుగ ముఖ్యంగా రైతుల జీవితాల్లో ఎంతో ముఖ్యమైన స్థానాన్ని సంపాదిం చుకుంది.

### ఉగాది సందేశం సేవతో నూతన ఆరంభం

ఉగాది మనకు కేవలం వ్యక్తిగత శ్రేయస్సు మాత్రమే కాదు, సమాజ శ్రేయస్సును కూడా గుర్తుచేస్తుంది. ఈ పవిత్ర సందర్భం లో అవసరమైన వారికి సహాయం చేయడం ద్వారా మన పండుగకు మరింతఅర్థం చేకూరుతుంది. విక లాంగులు, అనాథ పిల్లలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చేయూతనివ్వ డం నిజమైన పుణ్యకా ర్యం.ఈ శ్రీ పరాభవ నామ సంవత్సరంలో సేవా సంకల్పంతో ముందడుగు వేయండి. నారాయణ సేవా సంస్థ ద్వారా విద్య, వైద్యం, పునరావాస సేవలకు మీ వంతు సహకారం అందించవచ్చు. చిన్న దానం కూడా ఒక జీవితాన్ని మారుస్తుంది. మీ సేవ, సమాజంలో ఆశ వెలుగును ప్రసరిస్తుంది.

## జీవితాన్ని సమన్వయం చేసుకునేలా...



ఉగాది పచ్చడి ఆస్వాదించిన తరువాత పంచాగ శ్రవణము, మిత్ర దర్శనము, గోపూజ, ఏరువాక అనబడే ఆచారాలు జరుపుతారు. మనిషి జీవితంలో భావోద్వేగం చాలా కీలకమైనది. సంతోషంగా ఉండే సమయంలో ముఖంలో కనిపించే సంతోషం, విషాదంలో కన్నీరు, కోపం- ఆవేశం ఇలా ప్రతి ఒక్కటి వ్యక్తిగత జీవితాలను ప్రభావితం చేస్తుంటాయి. అయితే జీవితం అంటే సుఖ దుఃఖాలు మాత్రమే కాదు, కష్ట నష్టాలు కూడా ఉంటాయి. వాటిని ఎదుర్కోవడం, జీవితాన్ని సమన్వయం చేసుకుంటూ పోతేనే విజయం లభిస్తుంది. అలా మనిషి అతడి మనస్సు సిద్ధ మవ్వాలంటే చేదు, పులుపు, వగరు వంటి పదార్థాలను స్వీకరించాలి. అయితే జీవితం షడ్రుచుల సమ్మేళనం అనే కాదు వైద్య పరంగానూ వేప పువ్వు, ఆకులను తీసుకోవటం వల్ల ఈ కాలం లో మనిషి పై దాడి చేసే క్రిముల నుంచి రక్షణ దొరుకుతుంది. వేప యాంటీబయాటిక్ అనేది పూర్వమే పెద్దలు గుర్తించి ఆహారంలో తీసుకోమని చెప్పారు.

ఉగాది నాడు ఈ శ్లోకాలు పఠిస్తే

## సంపద, ఆనందం రెట్టింపు



ఉగాది రోజే కాదు, ఈ శ్లోకాలను మీకు నచ్చినప్పుడు చదువుకోవచ్చు. తప్పు లేదు. వీటిని చదివినట్లయితే శుభ ఫలితాలు కలుగుతాయి, ధన ఐశ్వర్యాలు కలుగుతాయి, సంతోషకరమైన జీవితాన్ని గడపవచ్చు. ప్రతిరోజు లేదా శుక్రవారం నాడు వీటిని పఠిస్తే ఎంతో మంచిది. ఈ కొత్త ఏడాది అన్ని బాగా కలిసి రావాలన్నా, సంపద పెరగాలన్నా, సంతోషంగా ఉండాలని వీటిని చదువుకోండి.

**వినాయక శ్లోకం:**

**వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ**
**నిర్విఘ్నం కురుమే దేవ సర్వకార్యేషు సర్వదా**

విఘ్నాలు తొలగిపోయి అడ్డంకులు ఏమీ లేకుండా విజయాలను చేరుకోవాలంటే ఖచ్చితంగా ఉగాది నాడు ఈ వినాయకుని శ్లోకాన్ని చదువుకోండి. ఈ శ్లోకాన్ని చదువుకోవడం వలన వినాయకుని అనుగ్రహంతో మీ పనిలో ఉన్న అడ్డంకులు అన్నీ తొలగిపోయి సకాలంలో పనులు పూర్తవుతాయి.

**లక్ష్మీ ధ్యాన శ్లోకం:**

**కరగ్రే వసతే లక్ష్మీః కరమధ్యే సరస్వతీ**
**కరమూలే స్థితా గౌరీ ప్రాతః కరదర్శనమ్**

లక్ష్మీ ధ్యాన శ్లోకం చదువుకోవడం వలన శుభ ఫలితాలు కలుగుతాయి. లక్ష్మీదేవి కటాక్షం కలగాలంటే రోజు ఉదయం నిద్ర లేవగానే ఈ శ్లోకాన్ని పఠించండి. ఉగాది రోజు ఉదయం నిద్ర లేచేటప్పుడు కూడా ఈ శ్లోకాన్ని చదువుకోండి.

**లక్ష్మీ గాయత్రి మంత్రం:**

**ఓం శ్రీ మహాలక్ష్మ్యై చ విద్మహే విష్ణు పత్న్యై చ ధీమహి**
**తన్నో లక్ష్మీః ప్రచోదయాత్**

లక్ష్మీ గాయత్రి మంత్రాన్ని జపిస్తే శుభ ఫలితాలు కలుగుతాయి. ధన ప్రవాహం, ఆర్థిక స్థిరత్వం కలగాలంటే ఈ మంత్రాన్ని 108 సార్లు జపిస్తే మంచిది.

**కుబేర మంత్రం:**

**ఓం యక్షాయ కుబేరాయ వైశ్రవణాయ ధనధాన్యాధిపతయే**
**ధనధాన్యసమృద్ధిం మే దేహి దాపయ స్వాహా..**

కుబేర మంత్రాన్ని చదివితే కూడా ఎంతో మంచి జరుగుతుంది. ధనాధిపతి అయినటువంటి కుబేరుని అనుగ్రహం కలుగుతుంది. ఆనందంగా ఉండవచ్చు. డబ్బుకి కూడా లోటు ఉండదు.

**అష్టలక్ష్మీ స్తోత్రం:** అష్టలక్ష్మీ స్తోత్రం చదివితే ఐశ్వర్యం, బలం, జ్ఞానం కలుగుతాయి. అష్టలక్ష్మీ స్తోత్రాన్ని ఉగాది నాడు చదువుకుంటే ఈ మూడింటినీ పొంది ఆనందంగా ఉండొచ్చు.

**సర్వమంగళ మాంగల్యే:**

**సర్వ మంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే**
**శరణ్యే త్ర్యంబకే గౌరీ నారాయణి నమోస్తుతే..**

లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకోవడానికి సర్వమంగళ మాంగల్యే శ్లోకాన్ని కూడా చదువుకోండి. ఇది ఆనందం, అదృష్టాన్ని తీసుకువస్తుంది.

**వెంకటేశ్వర మంత్రం: ఓం నమో వెంకటేశాయ నమః**

ఈ మంత్రాన్ని చదువుకుంటే సంపద పెరుగుతుంది. విజయాలను అందుకోవచ్చు. ఈ మంత్రాన్ని 108 సార్లు జపించండి. వెంకటేశ్వర స్వామి వారి ప్రత్యేక అనుగ్రహం కలుగుతుంది. జీవితంలో సక్సెస్‌ను కూడా అందుకోవచ్చు.

**మహాలక్ష్మి అష్టకం:** మహాలక్ష్మి అష్టకం చదువుకుంటే చాలా మంచిదే. ముఖ్యంగా శుక్రవారం నాడు చదివితే మరింత శుభ ఫలితాలను పొందవచ్చు. ఈ అష్టకాన్ని చదివితే అదృష్టం కూడా వెతుక్కుంటూ వస్తుంది. సంపద కూడా పెరుగుతుంది.

**మహా మృత్యుంజయ మంత్రం:** మహా మృత్యుంజయ మంత్రాన్ని చదివితే రక్షణ, దుఃఖ నివారణ, అదృష్టం, ఆరోగ్యం, ఆనందం పొందవచ్చు. మహా మృత్యుంజయ మంత్రం చాలా శక్తివంతమైనది. ఇది శివుడికి అంకితం చేయబడినది.

# వరల్డ్ కప్ హీరోలకే మొండిచేయి

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) ప్రకటించిన ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు నామినేషన్ల జాబితా ఇప్పుడు క్రికెట్ అభిమానుల్లో చర్చకు దారితీసింది. టీ20 వరల్డ్ కప్ 2026లో భారత బౌలింగ్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా(14 వికెట్లు), బ్యాటింగ్ విభాగంలో సంజూ శాంసన్ నిలకడగా రాణించిన సంగతి తెలిసిందే. ఆ ఇద్దరు ఆటగాళ్లకు అవార్డు నామినేషన్ల జాబితాలో చోటు దక్కకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. అయితే ఫిబ్రవరి నెలకు గాను ఐసీసీ ప్రకటించిన ప్లేయర్ ఆఫ్ ద మంత్ నామినేషన్లలో వీరిద్దరి పేర్లు లేకపోవడం భారత అభిమానులను నిరాశపరిచింది.

**నామినేషన్లలో ఉన్నదెవరంటే?**

ఐసీసీ ఈ అవార్డు కోసం పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్, ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ విల్ జాక్స్, అమెరికా పేసర్ షాడ్లీ వాన్ షాల్క్‌విక్‌లను నామినేట్ చేసింది. సాహిబ్జాదా ఫర్హాన్ (పాకిస్థాన్): టీ20 ప్రపంచ కప్‌లో పాకిస్థాన్ సూపర్–8 దశతోనే నిష్క్రమించినప్పటికీ.. సాహిబ్జాదా ఫర్హాన్ ఆటతీరు మెరుగ్గా ఉంది. ఫర్హాన్ 6 మ్యాచ్‌లలో 2 సెంచరీలతో కలిపి 383 పరుగులు చేసి టోర్నీ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. విల్ జాక్స్ (ఇంగ్లాండ్): ఇంగ్లాండ్ జట్టు సెమీఫైనల్ చేరుకోవడంలో విల్ జాక్స్ కీలక పాత్ర పోషించాడు. విల్ జాక్స్ 8 మ్యాచ్‌లలో 226 పరుగులు చేయడంతో పాటు బౌలింగ్‌లో 9 వికెట్లు తీసి ఆల్‌రౌండర్ ప్రతిభ చాటాడు. టోర్నీలో 4 సార్లు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు. షాడ్లీ వాన్ షాల్క్‌విక్ (అమెరికా): అమెరికా గ్రూప్ దశ నుంచే వెనుదిరిగినప్పటికీ.. ఈ 37 ఏళ్ల పేసర్ తన బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. భారత్, పాకిస్థాన్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టిన షాడ్లీ వాన్ షాల్క్‌విక్.. 4 మ్యాచ్‌లలో 13 వికెట్లు పడగొట్టి టోర్నీలో రెండో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.



**చర్చనీయాంశంగా మారిన ఎంపిక**

జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి ఇద్దరూ తలా 14 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నప్పటికీ.. బుమ్రా మెరుగైన ఎకానమీ రేటును కలిగి ఉన్నాడు. ఇలాంటి ఆటతీరు కనబరిచిన జస్ప్రీత్ బుమ్రాను పక్కన పెట్టడం వెనుక ఐసీసీ ఏ ప్రాతిపదికన నామినేషన్లు ఎంపిక చేసిందో అన్నది ప్రశ్నార్థకంగా మారింది. పాకిస్థాన్ జట్టు సెమీఫైనల్‌కు కూడా చేరలేకపోయినప్పటికీ.. ఆ జట్టుకు చెందిన ఆటగాడికి నామినేషన్ దక్కడంపై నెటిజన్లు సోషల్ మీడియాలో ఫ్యాన్స్ తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# మ్యాచ్‌లు గెలవలేరు కానీ.. ఐసీసీ ట్రోఫీలు దొంగిలిస్తారా?



పాకిస్థాన్ క్రికెట్ జట్టు పరిస్థితి ప్రస్తుతం అగమ్యగోచరంగా మారింది. టీ20 ప్రపంచ కప్ 2026లో గ్రూప్ దశలోనే నిష్క్రమించిన పాకిస్థాన్ మరోసారి ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. కనీసం బంగ్లాదేశ్ పర్యటనలోనైనా తన పరువు నిలబెట్టుకుంటుందని ఆశించిన పాక్ అభిమానులకు తీవ్ర నిరాశే ఎదురైంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో బంగ్లాదేశ్ చేతిలో 11 పరుగుల తేడాతో ఓడిపోవడమే కాకుండా సిరీస్‌ను 2–1తో కోల్పోయింది. ఈ పరాజయం పాకిస్థాన్ క్రికెట్ ప్రపంచంలో పెద్ద దుమారాన్నే రేపుతోంది.

**పాక్ దిగ్గజం ఫైర్**

ఈ ఘోర ఓటమిపై పాకిస్థాన్ దిగ్గజం, మాజీ సెలెక్టర్ కమ్రాన్ అక్మల్ తీవ్రంగా స్పందించాడు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) చీఫ్ మొహ్సిన్ నఖ్వీని ఉద్దేశించి అక్మల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. పాకిస్థాన్ క్రికెట్ పరిస్థితి ఎలా ఉందంటే.. నెదర్లాండ్స్ లాంటి జట్టు కూడా ఇప్పుడు మనతో సిరీస్ ఆడి, మనల్ని ఓడించి టెస్ట్ హోదా పొందాలని ఆశపడుతున్నాయి. మైదానంలో మ్యాచ్‌లు గెలవలేనప్పుడు ఇక ఐసీసీ ట్రోఫీలను దొంగిలించి ఇంటికి తెచ్చుకుంటారా? అని కమ్రాన్ అక్మల్ ఎద్దేవా చేశాడు. గతంలో ఆసియా కప్ విజేతగా నిలిచిన భారత్.. మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీ తీసుకోవడానికి నిరాకరించినప్పుడు ఆయన ఆ ట్రోఫీని తన కార్యాలయానికి తీసుకెళ్లారనే ఆరోపణల నేపథ్యంలో అక్మల్ ఈ దొంగతనం కామెంట్స్ చేశాడు.

**మ్యాచ్ సాగిందిలా..** మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్.. ఓపెనర్ తంజిద్ హసన్(107) అద్భుత సెంచరీతో 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 290 పరుగులు చేసింది. 291 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ ఆరంభంలోనే 17 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. తస్కిన్ అహ్మద్(4/49) తన వేగంతో పాక్ టాపార్డర్‌ను దెబ్బతీశాడు. చివరి 2 ఓవర్లలో 28 పరుగులు కావాల్సిన దశలో షాహీన్ అఫ్రిది రెండు సిక్సర్లు బాదాడు. అయితే ఆఖరి ఓవర్లో రిషాద్ హుస్సేన్ బౌలింగ్‌లో షాహీన్ అఫ్రిది స్టంప్ అవుట్ అవ్వడంతో పాక్ 279 పరుగుల వద్ద నిలిచిపోయింది.

**జట్టు నిర్మాణం పేరుతో ప్రయోగాలు**

ఈ సిరీస్ కోసం పాకిస్థాన్ ఏకంగా ఆరుగురు యువ ఆటగాళ్లకు అరంగేట్రం చేసే అవకాశం కల్పించింది. అయితే జట్టు పునర్నిర్మాణం పేరుతో చేస్తున్న ఈ ప్రయోగాలు విఫలమవ్వడంపై అభిమానులు మండిపడుతున్నారు. బంగ్లాదేశ్ కెప్టెన్ మెహిదీ హసన్ మిరాజ్ తమ జట్టు ఆటతీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తుండగా.. పాక్ క్రికెట్ వర్గాల్లో మాత్రం ఆందోళన నెలకొంది.

# నేను, రోహిత్-కోహ్లి ఎవ్వరైనా తప్పుకోవాల్సిందే..

**గంభీర్‌ను వెనకేసుకొస్తూ అశ్విన్ క్లియర్ మెసెజ్**



భారత జట్టు మాజీ స్పిన్నర్ అశ్విన్ తన రిటైర్మెంట్ వెనుక కారణాలను చాలా కాలం తర్వాత వెల్లడించాడు. గౌతమ్ గంభీర్ తీసుకునే నిర్ణయాలు టీమ్ ప్రయోజనాల కోసమేనని, తనను లేదా కోహ్లీ, రోహిత్‌ను తప్పించాలని అనుకున్నా అది సరేనని తెలిపాడు. తన టైమ్ ముగిసిందనే తానే తప్పుకున్నానని చెప్పాడు. కెరీర్‌లో ఇగో తగ్గించడం ముఖ్యం అని కూడా ఈ సందర్భంగా పేర్కొన్నాడు. అశ్విన్ వ్యాఖ్యలు టీమిండియా క్రికెట్‌లో చర్చనీయాంశంగా మారాయి.

టీమిండియాలో తనదైన ముద్ర వేసిన స్పిన్ దిగ్గజం రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్ తర్వాత తన మనసులోని భావాలను ఓపెన్‌గా చెప్పాడు. 2024 డిసెంబర్‌లో భారత్ – ఆస్ట్రేలియా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ మధ్యలోనే, బ్రిస్బేన్ టెస్ట్ అనంతరం అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించడం అప్పట్లో అందరికీ షాక్ ఇచ్చింది. 106 టెస్టుల్లో 537 వికెట్లు తీసి, అనిల్ కుంబ్లే తర్వాత భారత రెండో అత్యధిక వికెట్ల బౌలర్‌గా నిలిచిన అశ్విన్, తన నిర్ణయం వెనుక ఉన్న అసలు కారణాలను ఇప్పుడు వెల్లడించాడు.

"నా జీవితంలో తీసుకునే నిర్ణయాలు నా చేతిలోనే ఉండాలి. అవి సరైందా కాదా అనేది తర్వాత చర్చించుకోవచ్చు. కానీ ఆ నిర్ణయం తీసుకోవాల్సింది నేనే. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సమయంలో జడేజా, నేను ప్రధాన స్పిన్నర్లుగా ఉన్నప్పుడు, వాషింగ్టన్ సుందర్ ఆడాడు. తర్వాత నేను మళ్లీ వచ్చాను. మళ్లీ బయటకు వెళ్లాల్సి వచ్చింది. అప్పుడు నాకు నా టైమ్ అయిపోయిందనే ఫీలింగ్ వచ్చింది" అని అశ్విన్ స్పష్టం చేశాడు.

ఇక గౌతమ్ గంభీర్‌పై వచ్చిన ఫేవరిటిజం ఆరోపణలపై కూడా అశ్విన్ క్లారిటీ ఇచ్చాడు. "ఎవరైనా గంభీర్‌పై అసహనం కలిగి ఉండాలి అంటే అది నేనే కావాలి. ఎందుకంటే ఆయన కోచ్‌గా వచ్చినప్పుడు నేనే జట్టులో బయటకు వచ్చాను. గంభీర్ కోచ్‌గా తన పని చేస్తాడు. టీమ్ కోసం ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా అది సరైనదే. నేను తప్పుకోవాలనుకున్నా, విరాట్ కోహ్లి లేదా రోహిత్ శర్మ తప్పుకోవాలనుకున్నా అది ఓకే. ఎందుకంటే అది గంభీర్ బాధ్యత" అని చెప్పాడు. తన వ్యక్తిగత జీవితంలో కూడా ఇదే సిద్ధాంతం పాటిస్తానని అశ్విన్ తెలిపాడు. "నా తండ్రికి కూడా ఎప్పుడూ చెబుతుంటాను.. ఇతర ఆటగాళ్ల గురించి చెడుగా మాట్లాడొద్దు అని. మనం భావోద్వేగానికి లోనవుతాం. కానీ టీమ్ ప్రయోజనం ముఖ్యం. మన దేశంలో అభిమానంతో కొన్నిసార్లు మనం అజేయులమని భావిస్తాం. కానీ అది నిజం కాదు. ఇగోను వదిలేస్తే విషయాలు స్పష్టంగా అర్థమవుతాయి" అని వివరించాడు.

# రాయల్ ఛాలెంజర్స్‌కు స్టార్ ప్లేయర్ దూరం



స్టార్ ఫాస్ట్ బౌలర్ ఒకరు ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. ఐపీఎల్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిధ్యాన్ని వహిస్తోన్న ఈ పేసర్.. గాయం కారణంగా సుదీర్ఘ విరామం తీసుకుంటోన్నాడు. కనీసం రెండు వారాల పాటు ఐపీఎల్ లో కనిపించకపోవచ్చు. ఈ మధ్యకాలంలో రాయల్ ఛాలెంజర్స్ మూడు మ్యాచ్ లు ఆడే అవకాశం ఉంది. వీటికి అతను అందుబాటులో ఉండట్లేదు. ఆ తర్వాతే జట్టుతో కలుస్తాడు. హ్యామ్ స్ట్రింగ్, అకిలెస్ టెండన్ సమస్యలతో హేజిల్‌వుడ్ బాధపడుతున్నాడు. ఏప్రిల్ రెండో వారం వరకు క్రికెట్ దూరంగా ఉండాలని డాక్టర్లు సూచించడంతో విశ్రాంతి తీసుకుంటోన్నాడు. అప్పటికి అతను గ్రౌండ్ లోకి దిగి దాదాపు అయిదు నెలలవుతుంది. నవంబర్ లో చివరి మ్యాచ్ ఆడాడు హేజిల్ వుడ్. గాయం కారణంగా మొన్నటి టీ20 వరల్డ్ కప్ కు కూడా దూరంగా ఉంటూ వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడిప్పుడే కోలుకుంటోన్నాడు.

హేజిల్‌వుడ్ గైర్హాజరీలో న్యూజిలాండ్ పేసర్ జాకబ్ డఫ్ఫీ.. రాయల్ ఛాలెంజర్స్ బౌలింగ్ డిపార్ట్ మెంట్ ను లీడ్ చేయనున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే మ్యాచ్‌లకు డఫీ ఆడటం దాదాపుగా ఖాయమైంది. ఏప్రిల్ 10న గువాహటిలో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగే మ్యాచ్ ద్వారా తిరిగి జట్టులోకి వస్తాడు. గత సీజన్‌లో ఆర్‌సీబీకి కీలక ఆటగాడిగా నిలిచాడు హేజిల్ వుడ్. 12 మ్యాచ్‌ల్లో 22 వికెట్లు తీసి టోర్నమెంట్‌లో మూడో అత్యధిక వికెట్ టేకర్‌గా నిలిచాడు. ఈ సీజన్‌లోనూ అదే స్థాయిలో రాణిస్తాడని ఆర్‌సీబీ అంచనా వేస్తోంది. ఆస్ట్రేలియాకు చెందిన మరో పేసర్ పాట్ కమిన్స్ కూడా వెన్నునొప్పితో బాధపడుతున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌లో ఎప్పుడు చేరతాడనే దానిపై స్పష్టత లేదు. హేజిల్‌వుడ్, కమిన్స్ ఇద్దరూ స్వదేశంలో జరిగిన చాలా మ్యాచ్‌లకు, ఆస్ట్రేలియా టీ20 ప్రపంచకప్ లో ఆడలేదు. క్రికెట్ ఆస్ట్రేలియా వారి విషయంలో జాగ్రత్తగా ఉంటోంది. ఇదిలావుండగా పలువురు ఆస్ట్రేలియా ఆటగాళ్లు పాకిస్తాన్ సూపర్ లీగ్ లో ఆడే విషయంలో భద్రతాపరమైన ఆందోళనలను ఎదుర్కొంటున్నారు. ప్రాంతీయ ఉద్రిక్తతలు పెరగడంతో స్టీవ్ స్మిత్, డేవిడ్ వార్నర్, గ్లెన్ మ్యాక్స్‌వెల్ వంటి ఆటగాళ్లకు ప్రయాణ ప్రమాదాలపై హెచ్చరికలు జారీ చేసింది క్రికెట్ ఆస్ట్రేలియా.

# బుమ్రా కాంట్రాక్ట్‌పై బీసీసీఐ పునరాలోచన!



బీసీసీఐ ఇటీవలే టీమిండియా ప్లేయర్ల కాంట్రాక్ట్ జాబితాను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇంతకుముందు ఉన్న ఏ ప్లస్ కేటగిరినీ బీసీసీఐ పూర్తిగా తొలగించింది. స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా ఈ కేటగిరీలోనే ఉండేవారు. వారికి ఏడాదికి రూ.7 కోట్లను బోర్డు పారితోషికంగా చెల్లించేది. అయితే ఏ ప్లస్ కేటగిరీని తొలగించడంతో బుమ్రా ఏ కేటగిరీకి వచ్చాడు. దీనికి రూ.5 కోట్లు మాత్రమే బోర్డు చెల్లించనుంది. దీంతో అన్ని ఫార్మాట్లలో ఆడుతున్న బుమ్రా దాదాపు రూ.2 కోట్లను కోల్పోతున్నాడు. బుమ్రా కాంట్రాక్ట్‌పై బీసీసీఐ పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. అతడు నష్టపోతున్న రూ.2కోట్లను పరిహారంగా కింద బీసీసీఐ ఇవ్వనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో పాటు మరికొందరు ఆటగాళ్ల ప్రదర్శనను కూడా దృష్టిలో పెట్టుకుని వారి కాంట్రాక్టు మొత్తాలను కూడా బీసీసీఐ పెంచే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై బీసీసీఐ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. టీమిండియా టీ20 ఫార్మాట్ వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని కూడా బీసీసీఐ పెంచే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అక్షర్ ప్రస్తుతం గ్రేడ్ సిలో ఉన్నాడు. అతడు కేవలం రూ.కోటి మాత్రం అందుకుంటున్నాడు.అయితే గతంలో ఏ ప్లస్ కేటగిరీ దక్కించుకోవాలంటే క్రికెటర్లు మూడు ఫార్మాట్లలో ఆడుతూ, కనీసం ఒక్క ఫార్మాట్లో అయినా టాప్ 10 ర్యాంకింగ్‌లో ఉండాలనే నిబంధన ఉండేది. విరాట్, రోహిత్ శర్మ టెస్టు, టీ20లకు వీడ్కోలు పలికి కేవలం వన్డేల్లోనే కొనసాగుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం వారు బీ కేటగిరీలో ఉన్నారు. కాగా ఏ కేటగిరీలో శుభ&మన్ గిల్, జడేజా, బుమ్రా కొనసాగుతున్నారు.

## రవీంద్ర జడేజా కాళ్లు మొక్కిన కుల్‌దీప్ యాదవ్



టీమిండియా స్టార్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ వివాహ వేడుకలు ఘనంగా ముగిశాయి. తన చిన్ననాటి స్నేహితురాలు.. వంశిక చద్దాను మార్చి 14న ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీలో కుల్‌దీప్ పెళ్లి చేసుకున్నాడు. అయితే తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో.. వీరి వివాహ రిసెప్షన్ జరిగింది. లక్నోలోని 'ది సెంట్రమ్' హోటల్‌లో భారీ ఎత్తున రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఈ వేడుకకు క్రీడా, రాజకీయ ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అయితే ఇదే వేదికగా కుల్‌దీప్ యాదవ్ చేసిన ఓ పని వైరల్‌గా మారింది. కుల్‌దీప్ యాదవ్, వంశిక చద్దాల రిసెప్షన్‌కు టీమిండియా స్పిన్నర్ రవీంద్ర జడేజా , తన సతీమణి, ఎంపీ అయిన రివాబా జడేజాతో కలిసి వచ్చాడు. నూతన దంపతులను ఆశీర్వదించి, వారితో ఫొటోకు ఫోజులిచ్చేందుకు.. జడేజా దంపతులు స్టేజ్‌పైకి వెళ్లారు. అయితే వారు వేదికపైకి వస్తుండగా.. కుల్‌దీప్ యాదవ్ దంపతులు.. జడేజా దంపతుల కాళ్లకు నమస్కరించి, ఆశీర్వాదం తీసుకున్నారు. వెంటనే స్పందించిన జడేజా దంపతులు.. నూతన వధూవరులను పైకి లేపి, దీవించారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.కాగా లక్నోలో నిర్వహించిన రిసెప్షన్‌లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు భారత క్రికెటర్లు రిషభ& పంత్, యశస్వి జైశ్వాల్, రవీంద్ర జడేజా, శిఖర్ ధావన్, బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా తదితరులు పాల్గొన్నారు.కుల్‌దీప్ యాదవ్, వంశిక చద్దాల వివాహం ఈనెల 14న జరిగింది. ఈ వేడుకకు తిలక్ వర్మ, రింకూ సింగ్, యుజ్వేంద్ర చాహల్, సురేశ్ రైనా తదితరులు హాజరయ్యారు. వివాహం తర్వాత తొలిసారి కుల్‌దీప్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. 'అవర్ ఫరెవర్ బిగిన్స్ నౌ 14.03.2026' అని అతడు క్యాప్షన్ ఇచ్చాడు.నిజానికి కుల్‌దీప్ యాదవ్ పెళ్లి గతేడాది నవంబర్‌లోని జరగాలి. 2025 జూన్ 4న కుల్‌దీప్, వంశికల నిశ్చితార్థం జరిగింది. కానీ టీ20 వరల్డ్ కప్ 2026 నేపథ్యంలో పెళ్లిని ఈ ఏడాదికి వాయిదా వేశారు. ఇటీవల ప్రపంచకప్ ముగియడంతో వీరిద్దరూ పెళ్లి పీటలు ఎక్కారు.

# ఐసీసీ ర్యాంకింగ్స్..

## 2వ స్థానానికి చేరుకున్న బంగ్లా ప్లేయర్



స్పోర్ట్స్ డెస్క్: ఇటీవల పాకిస్థాన్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శన చేసిన బంగ్లాదేశ్ కెప్టెన్ మెహిదీ హసన్ మీరాజ్ వన్డే ర్యాంకింగ్స్‌లో పురోగతి సాధించాడు. వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్‌లో మెహిదీ తొమ్మిది స్థానాలు ఎగబాకి ఏడవ స్థానానికి, వన్డే ఆల్‌రౌండర్ల జాబితాలో రెండు స్థానాలు మెరుగుపరుచుకుని రెండవ స్థానానికి చేరుకున్నాడు. స్వదేశంలో పాకిస్థాన్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో మీరాజ్ మూడు మ్యాచ్‌లలో కలిపి ఐదు వికెట్లు పడగొట్టాడు.

ఇక పాకిస్థాన్‌పై తన తొలి శతకం సాధించిన బంగ్లాదేశ్ బ్యాటర్ తంజిద్ హసన్ కూడా 31 స్థానాలు ఎగబాకి 55వ స్థానానికి చేరుకోగా, లిట్టన్ దాస్ 10 స్థానాలు పైకి ఎగబాకి 82వ స్థానానికి చేరుకున్నాడు. బంగ్లా బౌలర్లలో తస్కిన్ అహ్మద్ 28, ముస్తఫిజుర్ రెహమాన్ 47వ స్థానాలకు చేరుకున్నారు. బంగ్లాతో సిరీస్‌లో ఓడిపోయినప్పటికీ, పాకిస్థాన్ బ్యాటర్ సల్మాన్ అలీ అఘా వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో తొమ్మిది స్థానాలు మెరుగుపర్చుకుని తొమ్మిదో స్థానానికి చేరుకున్నాడు. అతను వన్డే ఆల్–రౌండర్లలో 10వ స్థానంలో నిలిచాడు.

టీ20ఐ బౌలర్ల ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ 11 స్థానాలు మెరుగుపర్చుకుని 13వ స్థానానికి చేరుకున్నాడు. అతను టీ20ఐ ఆల్ రౌండర్ల జాబితాలో ఏడవ స్థానంలో ఉన్నాడు. లాకీ ఫెర్గూసన్ టీ20ఐ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో 51వ స్థానానికి చేరుకోగా, డెవాన్ కాన్వే బ్యాటర్లలో 70వ స్థానానికి చేరుకున్నాడు. భారత ఆటగాడు అభిషేక్ శర్మ టీ20ఐ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. వరుణ్ చక్రవర్తి కూడా టీ20ఐ బౌలింగ్ చార్ట్‌లో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.

**టాప్–5 వన్డే బ్యాటర్లు ఇలా..**

డారిల్ మిచెల్ (న్యూజిలాండ్) / విరాట్ కోహ్లీ (భారత్) / ఇబ్రహీం జద్రాన్ (అఫ్గానిస్థాన్) / రోహిత్ శర్మ (భారత్) / శుభ్‌మన్ గిల్ (భారత్)

**బౌలర్లలో కుల్‌దీప్..**

బౌలింగ్ విభాగంలో భారత్ నుంచి చైనామన్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ టాప్–10లో చోటు దక్కించుకున్నారు. అతడు తొమ్మిదో (9) ర్యాంకులో నిలిచి టీమ్ ఇండియా తరఫున మెరుగైన బౌలర్‌గా నిలిచారు. అఫ్గానిస్థాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ బౌలింగ్ విభాగంలో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. టీ20 ప్రపంచ కప్ ముగిసిన తర్వాత భారత జట్టు ఇప్పటి వరకు ఎలాంటి వన్డే మ్యాచ్‌లు ఆడలేదు. అయితే, ఈ మధ్య కాలంలో బంగ్లాదేశ్, పాకిస్థాన్ జట్లు మాత్రమే వన్డే సిరీస్‌లు ఆడినప్పటికీ, మన ఆటగాళ్ల పాయింట్లు, పాత ప్రదర్శనల ఆధారంగా వారి ర్యాంకులు స్థిరంగా కొనసాగుతున్నాయి.

# ఎస్ఆర్ హెచ్ కొత్త కెప్టెన్‌గా ఇషాన్ కిషన్




దిశ, వెబ్‌డెస్క్: ఐపీఎల్–2026 సీజన్ ప్రారంభానికి ముందే సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం సంచలన నిర్ణయం తీసుకుంది. జట్టు రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ వెన్నునొప్పి గాయంతో బాధపడుతుండటంతో, అతడి స్థానంలో యువ వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్‌ను తాత్కాలిక కెప్టెన్‌గా నియమించింది. అయితే, పాట్ కమిన్స్ అందుబాటులోకి వచ్చే వరకు ఇషాన్ కిషన్ జట్టును నడిపించనున్నారు.

అదేవిధంగా డ్యాషింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మకు వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించారు. ఈ ఇద్దరు యువ ఆటగాళ్లు జట్టును ముందుండి నడిపించనున్నారు. ప్రస్తుతం వెన్నునొప్పి కారణంగా తన స్వదేశంలో వైద్యులు పర్యవేక్షణలో ప్యాట్ కమిన్స్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. అతను పూర్తిగా కోలుకున్న తర్వాతే జట్టులో చేరుతారని మేనేజ్‌మెంట్ స్పష్టం చేసింది. కాగా, ఈ నెల 28న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో జరిగే తొలి పోరులో సన్‌రైజర్స్ ఆర్మీని ఇషాన్ కిషన్ నడిపించనున్నారు. యువ ఆటగాళ్లకు కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా ఎస్ఆర్‌హెచ్ కొత్త వ్యూహంతో బరిలోకి దిగుతోంది. ఇషాన్ కిషన్ దూకుడైన కెప్టెన్సీ జట్టుకు ఎంతవరకు కలిసి వస్తుందో లేదో వెయిట్ చేయాల్సిందే మరి.

# జీవితాంతం ఆడలేం కదా..: పీవీ సింధు




క్రీడాకారులు చదువుకోవాల్సిన ఆవశ్యకతను ఒలింపిక్ పతకాల విజేత, తెలుగు తేజం పీవీ సింధు నొక్కిచెప్పారు. కేవలం స్పోర్ట్స్ మీదనే కాకుండా.. చదువుపైనా దృష్టిపెట్టాలని సూచించారు. ఒక్క గాయం కెరీర్‌నే ముగించే పరిస్థితికి తీసుకొస్తుందని వ్యాఖ్యానించారు. అందుకే, అథ్లెట్లకూ విద్యాభ్యాసం అత్యంత ముఖ్యమని వెల్లడించారు. తన కెరీర్‌లోనూ ఎన్నోసార్లు ఆటుపోట్లు ఎదుర్కొన్నట్లు తెలిపారు. గురుగ్రామ్‌లోని ఓ పాఠశాల కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా చదువు, క్రీడలకు సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

**విరాట్ జెర్సీనే కావాలి.. దుకాణంలో చిన్నారి డిమాండ్**

"నేను కొన్నేళ్లుగా ఆడుతూనే ఉన్నా. అయితే, ఏదొక సమయంలో రిటైర్‌మెంట్ అవ్వాల్సిందే కదా.. ఇది ఎవరూ కాదనలేని వాస్తవం. మనం 45 లేదా 50 ఏళ్లు వచ్చాక స్పోర్ట్స్ ఆడటం కష్టం. కానీ, చదువు మాత్రం మన జీవితాంతం తోడు ఉంటుంది. ప్రతి ఒక్కరూ బంగారు స్పూన్‌తో జన్మించలేరు. ఎందులోనైనా సరే కష్టపడాల్సిందే. అది చదువైనా.. క్రీడలైనా సరే అకుంఠిత దీక్షతో శ్రమించాలి. రెండింటికీ సమప్రాధాన్యం ఇవ్వాలి. నేను ఎంబీఏ పూర్తి చేశా. అయితే, ఓ వైపు స్పోర్ట్స్‌లో ఉంటూ చదువు కొనసాగించడం తేలికైన విషయం కాదని తెలుసు. ఉదయాన్నే ప్రాక్టీస్‌కు వెళ్లడం.. వచ్చాక చదువుకోవడం.. మళ్లీ సాయంత్రం సాధనకు వెళ్లడం కష్టమే. ఇక్కడే మనం ఒకటి గుర్తు పెట్టుకోవాలి. జీవితాంతం క్రీడల్లో కొనసాగలేం.. చదువు ఉంటే మాత్రం నిబ్బరంగా ఉండొచ్చు. స్పోర్ట్స్ ముఖ్యమే కానీ, చదువును పూర్తిగా పక్కన పెట్టేసి ప్రయత్నించకూడదు" అని సింధు తెలిపారు.

**ఒక్కసారి పెద్ద గాయమైతే..** "క్రీడల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. నిరంతరం రిస్క్‌తో కూడుకున్నదే. అలాగని వద్దని చెప్పను. ఆటలను కెరీర్‌గా ఎంచుకున్నప్పటికీ చదువును నిర్లక్ష్యం చేయొద్దు. ఆడేటప్పుడు ఒక్క పెద్ద గాయమైతే.. కోలుకుని రావడం కష్టం. ఒక్కోసారి కెరీర్ ముగిసే అవకాశమూ లేకపోలేదు. ప్రమాదాలు చెప్పి రావు కదా. నేను 2016 ఒలింపిక్స్‌కు ముందు తీవ్రంగా గాయపడ్డా. కొన్నిరోజులపాటు నొప్పితోనే ఆడా. వైద్యుల వద్దకు వెళ్తే వారు ఏం చెబుతారనే భయం వెంటాడేది. మళ్లీ జీవితంలో ఆడతానా? లేదా? అనే అనుమానాలు వచ్చాయి. వైద్య చికిత్స తీసుకున్నా. మళ్లీ కోలుకుని ఒలింపిక్స్ బరిలోకి దిగా" అని నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు.

సూర్య
www.suryaa.com

# సినిమా



## కలెక్షన్ కింగ్ డా.మోహన్ బాబు బర్త్ డే స్పెషల్

టాలీవుడ్ సీనియర్, లెజెండరీ నటుడు కలెక్షన్ కింగ్ డా. మోహన్ బాబు పుట్టిన రోజు. సినీ పరిశ్రమలో ఆయన అడుగు పెట్టి ఇటీవలే యాభై ఏళ్లు అయిన సంగతి తెలిసిందే. ఇక విద్యావేత్తగా, రాజకీయ నాయకుడిగా, నిర్మాతగా, నటుడిగా మంచు మోహన్ బాబు అందుకున్న శిఖరాగ్రాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 1975లో సినీ కెరీర్‌ను ఆరంభించిన మోహన్ బాబు ఇప్పటికీ దిగ్విజయంగా దూసుకుపోతున్నారు. కుర్ర హీరోలు, యంగ్ జనరేషన్‌తో పోటీ పడుతూ మరీ మోహన్ బాబు నటిస్తున్నారు. ఒకప్పుడు విలన్‌గా తెలుగు సినీ పరిశ్రమకు కొత్త నిర్వచనాన్ని ఇచ్చిన మోహన్ బాబు ఇప్పుడు డిఫరెంట్ పాత్రలతో నేటి తరాన్ని మెప్పించబోతోన్నారు. 'స్వర్గం నరకం' చిత్రంతో పరిశ్రమకు హీరోగా పరిచయం అయ్యారు. ఆ తరువాత ఎన్నెన్నో గొప్ప పాత్రలు పోషించారు. అటు విలన్‌గా, ఇటు హీరోగా, మరో పక్క నిర్మాతగా తిరుగులేని విజయాల్ని అందుకున్నారు. ఆయన కెరీర్‌లో కల్ట్ క్లాసిక్స్, ఇండస్ట్రీ హిట్స్ వంటివెన్నో ఉన్నాయి. ఇక విద్యా వేత్తగానూ మోహన్ బాబు సమాజంపై తన ముద్రను వేశారు. 1992లో స్థాపించిన శ్రీ విద్యానికేతన్ విద్యా ట్రస్ట్ ద్వారా వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. 2022లో ప్రారంభమైన మోహన్ బాబు యూనివర్సిటీ ప్రస్తుతం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని పొందింది. ఎంతో మంది పేద పిల్లలకు స్కాలర్ షిప్స్ అందిస్తూ తన మంచి మనసును చాటుకుంటున్నారు. మోహన్ బాబు తన సుదీర్ఘమైన కెరీర్‌లో ఎన్నో గౌరవ పురస్కారాలను అందుకున్నారు. 2007లో భారత ప్రభుత్వం పద్మశ్రీ ప్రదానం చేయగా, 2016 ఫిల్మ్‌ఫేర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ఆయన్ను వరించింది. ఇటీవలె గవర్నర్ ఎక్సలెన్స్ అవార్డు (2026) వంటి ముఖ్యమైన పురస్కారాన్ని కూడా అందుకున్నారు. ఇక గత ఏడాది మంచు వారి డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'లో మోహన్ బాబు మహాదేవ శాస్త్రిగా తన నటనతో అందరినీ మెప్పించారు. సామాన్య వ్యక్తిగా మొదలై ఓ సామ్రాజ్యాన్ని ఏర్పర్చిన మోహన్ బాబు జీవిత ప్రయాణం ఎంతో మందికి ఆదర్శప్రాయం. సినిమా రంగంలో దశాబ్దాల పాటు సేవలు అందిస్తూ వస్తున్నారు. నటుడిగానే కాకుండా నిర్మాతగానూ 75 చిత్రాలను నిర్మించారు.

## భారీ స్కేల్ లో బ్లాక్ గోల్డ్

### - నిర్మాత రాజేశ్ దండా

హాస్య మూవీస్ బ్యానర్ పై సామజవరగమన, ఊరు పేరు భైరవకోన, కే రాంప్ లాంటి వరుస బ్లాక్ బస్టర్స్ అందించిన సక్సెస్‌ఫుల్ నిర్మాత రాజేశ్ దండా. ప్రస్తుతం ఆయన ప్రొడక్షన్ నుంచి అల్లరి నరేశ్ హీరోగా ఒక సినిమా, సంయుక్త ప్రధాన పాత్రలో "బ్లాక్ గోల్డ్" చిత్రాలు విడుదలకు సిద్ధమ వుతున్నాయి. మార్చి 19 ఆయన పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయన చేస్తున్న తాజా ప్రాజెక్ట్స్, భవిష్యత్ ప్రణాళికల గురించి విలేకరులతో ముచ్చటించారు.

**ఉగాది, మీ బర్త్‌డే ఒకేరోజు రావడం ఎలా అనిపించింది?**

ఉగాది, నా బర్త్‌డే ఒకేరోజు రావడం చాలా సర్ ప్రైజ్‌గా అనిపించింది. కొత్త సంవత్సరంలో బర్త్‌డే సెలబ్రేట్ చేసుకోవడం ఇదే ఫస్ట్ టైమ్, దాదాపు15 ఏళ్ల తర్వాత ఇలా జరిగింది. గత ఏడాది దీపావళికి కె రాంప్ సినిమా రిలీజ్ అయి సూపర్ హిట్ అయ్యింది. అదే ఊపులో మంచి మంచి ప్రాజెక్ట్స్ చేస్తూ ముందుకు వెళ్తున్నాం.



**మీ బ్యానర్ నుంచి సినిమా వస్తే కథ కొత్తగా ఉంటుందనే నమ్మకం వుంది. కథలు ఎలా సెలెక్ట్ చేస్తారు?**

నేను చేసే సినిమాల్లో కథలో ఒక కొత్త పాయింట్ ఉండేలా చూసుకుంటాను. విన్నప్పుడు ఎంజాయ్ చేయాలి. అలాగే స్క్రీన్ మీద అది ఎలా కనిపిస్తుంది అన్నదీ ముందే చూసుకుంటాను. సామజవరగమన, కేరాంప్, భైరవకొన.. ఇలా అన్ని సిని మాల్లో డిఫరెంట్ పాయింట్స్ ఉంటాయి. డిస్ట్రిబ్యూటర్‌గా చాలా సినిమాలు చూసిన అనుభవం ఉంది. ఏది పనిచేస్తుంది, ఏది పనిచే యదు అన్న ఐడియా వుంటుంది. అది స్క్రిప్ట్ సెలెక్షన్‌లో నాకు చాలా హెల్ప్ అయింది.

**మీ జర్నీ ఎలా స్టార్ట్ అయింది?**

నిజానికి నేను ప్రొడ్యూసర్ అవ్వాలని అనుకోలేదు. ఎంసీఏ చదివి సాఫ్ట్‌వేర్ ఫీల్డ్‌లోకి వెళ్లాను. కానీ అనుకోకుండా స్వామి రారా సినిమాతో డిస్ట్రిబ్యూటర్‌గా మారాను. ఆ తర్వాత సరిలేరు, మాస్టర్ వంటి సినిమాలు డిస్ట్రి బ్యూట్ చేశాను. అనిల్ సుంకర గారితో పరిచయం వల్ల ప్రొడక్షన్ నేర్చుకున్నాను. ఆయనతో కలిసి ట్రావెల్ అవుతూ చాలా విషయాలు నేర్చుకున్నాను.

# ఉగాదికి ఉస్తాద్ భగత్ సింగ్ లాంటి మంచి సినిమా

గబ్బర్ సింగ్ వంటి సంచలన విజయం తరువాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, కల్ట్ కెప్టెన్ హరీష్ శంకర్ కలయికలో వస్తున్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. శ్రీలీల, రాశి ఖన్నా కథానాయికలు.



ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ స్వరకర్తగా కాగా, ఎస్. తమన్ నేపథ్య సంగీతం అందించారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ట్రైలర్ విశేషంగా ఆకట్టుకొని సినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేశాయి. అంచనాలు ఆకాశాన్ని తాకుతున్న వేళ, మాస్ సినిమాకు కొత్త నిర్వచనం ఇవ్వడానికి ఉగాది కానుగా మార్చి 19వ తేదీన ఉస్తాద్ భగత్ సింగ్ థియేటర్లలో అడుగుపెట్టనుంది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం చిత్ర బృందం, ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను నిర్వహించింది. ఈ సందర్భంగా కల్ట్ కెప్టెన్ హరీష్ శంకర్ మాట్లాడుతూ.. ముందుగా మీడియా మిత్రులకు కృతజ్ఞతలు. చాలా రోజుల తరువాత మిమ్మల్ని ఇలా కలవడం సంతోషంగా ఉంది. ఈ ఉగాది ఉస్తాద్ ఉగాది కాబోతుంది. ఒక బిగ్ స్టార్ నుంచి కమర్షియల్ ఎంటర్‌టైనర్ వచ్చి చాలా కాలమైందని నా అభిప్రాయం. అభిమానులు మాత్రమే కాకుండా, సాధారణ ప్రేక్షకులు కూడా ఎంజాయ్ చేసేలా స్టార్ హీరో నుంచి అన్ని హంగులతో వచ్చిన సినిమా ఈ మధ్య కాలంలో లేదని నా ఫీలింగ్. పాటలు, డ్యాన్స్, డైలాగులు, ప్రేమ, హాస్యం, విలన్ తో పవర్ ఫుల్ సీన్స్.. ఇలా అన్ని అంశాలు ఉంటాయి. ఉస్తాద్ భగత్ సింగ్ ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందని నేను చెప్పలేని కానీ, ఒక విషయం మాత్రం ఖచ్చితంగా చెప్పగలను. ఇలాంటి సినిమా వచ్చి కాలమైంది, ఇంత ఎంటర్‌టైనింగ్ సినిమా వచ్చి చాలా కాలమైందని అనుకుంటారు. హెయిర్ స్టైల్ నుంచి డ్యాన్స్, డైలాగ్ లు, హాస్యం వరకు ఇలా పవన్ కళ్యాణ్ గారి నుంచి కోరుకునే అన్ని అంశాలు ఇందులో ఉండి.. పూర్తిస్థాయి పవన్ కళ్యాణ్ గారి సినిమా చూశామనే సంతృప్తిని ఇస్తుంది ఉస్తాద్. అనుకున్న సమయంలో సినిమాను పూర్తి చేసి, మంచి అవుట్ పుట్ ఇచ్చాము. పక్కా ప్లానింగ్ తో సమయాన్ని, డబ్బుని వృధా చేయకుండా ఈ సినిమా పూర్తి చేయగలిగాము. అలా చేయగలగడానికి మా ప్రధాన బలం పవన్ కళ్యాణ్ గారు. ప్రజా పాలన, పరిపాలనా పరమైన అంశాలకు ఇబ్బంది కలగకుండా మాకు సమయం ఇచ్చేవాళ్ళు. ఫలానా సమయానికి రాగలనని, ఇంత సమయం కేటాయించగలనని ముందుగానే సమాచారం ఇచ్చేవారు. మైత్రి మూవీ మేకర్స్ లాంటి నిర్మాతలను కాపాడుకోవడం నాలాంటి ప్రతి దర్శకుడి బాధ్యత. వీళ్ళు మరిన్ని సినిమాలు తీస్తూ, పది కాలాల పాటు ఇండస్ట్రీలో ఉండాలి. సినిమా ఆలస్యమైనా ఒక్కసారి కూడా అసహనం ప్రదర్శించలేదు. బడ్జెట్ విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. నేను అడిగిన దానికంటే ఎక్కువే ఇచ్చారు. మా నిర్మాతల మద్దతు వల్లే సినిమా ఇంత బాగా వచ్చింది.

## పెద్ది సెట్స్‌లో వరల్డ్ కప్ స్టార్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మోఎస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా స్పోర్ట్స్ డ్రామా పెద్ది ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదలకు సిద్ధమవుతోంది. టీ20 ప్రపంచ కప్ గెలిచిన జట్టులో సభ్యుడైన భారత క్రికెటర్ తిలక్ వర్మ సెట్‌ను ప్రత్యేకంగా సందర్శించడంతో ఈ సినిమాపై ఎక్సయిట్మెంట్ మరింతగా పెరిగింది. భారతదేశం సాధించిన ప్రపంచ విజయానందంలో ఉన్న తిలక్ వర్మ పెద్ది షూటింగ్ లొకేషన్‌కి వచ్చి టీమ్‌కి సర్‌ప్రైజ్ ఇచ్చారు. షూటింగ్ జరుగుతున్న సమయంలో ఆయన రావడంతో ఆ రోజు సెట్స్‌లో సెలబ్రేషన్ వాతావరణం కనిపించింది. తిలక్ వర్మను టీమ్ ఆత్మీయంగా స్వాగతించింది. సెట్స్ మొత్తం తిరిగి చూసిన ఆయన, ముఖ్యంగా స్పోర్ట్స్ యాక్షన్ సన్నివేశాలను లైవ్‌గా చూసి చాలా ఇంప్రెస్ అయ్యారు. యాక్షన్ మాత్రమే కాదు, వాటిలో ఉన్న ఎమోషన్ కూడా ఆయనకు బాగా నచ్చింది. ఆయన రియాక్షన్ చూసిన తర్వాత టీమ్‌కు మరింత హ్యాపీగా ఫీల్ అయ్యింది. పెద్ది సినిమా రియల్ ఫీల్‌తో, స్ట్రాంగ్ ఎమోషన్స్‌తో కూడిన స్పోర్ట్స్ కథగా ప్రేక్షకులను ఆకట్టుకోనుంది.




సినిమా ప్రస్తుతం ఫైనల్ షెడ్యూల్ షూటింగ్‌తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఫాస్ట్‌గా జరుగుతున్నాయి. మ్యూజిక్ ప్రమోషన్స్ అద్భుతంగా వున్నాయి. ఇప్పటికే విడుదలైన "చికిరి చికిరి", "రై రై రారా" పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో హీరోయిన్‌గా జాన్వీ కపూర్ నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు.టాప్ టెక్నికల్ టీమ్ ఈ చిత్రానికి పని చేస్తోంది.

## ఏప్రిల్ 17న థియేటర్స్‌లో పాపం ప్రతాప్

ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న యంగ్ హీరో తిరువీర్ ప్రస్తుతం పలు ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్స్ చేస్తున్నారు. తిరువీర్ హీరోగా ఎస్.పి.దుర్గా నరేష్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం పాపం ప్రతాప్. పాయల్ రాధకృష్ణ హీరోయిన్ గా నటిస్తోంది. కృషి ఎంటర్టైమెంట్స్ బ్యానర్ పై రాకేష్ రెడ్డి గడ్డం, రుద్రదేవ్ మాదిరెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా యూనిక్ ప్రమోషన్స్ తో ఆసక్తిని పెంచింది. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. ఈ సినిమా సమ్మర్ స్పెషల్ గా ఏప్రిల్ 17న థియేటర్స్ లో విడుదల కానుంది. రిలీజ్ డేట్ పోస్టర్ లో తిరువీర్, పాయల్ రాధాకృష్ణ నవవధూవరులగా కనిపించడం క్యూరియాసిటీ పెంచింది.



## శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఉగాది పురస్కారాల్లో ది గర్ల్ ఫ్రెండ్

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న నటించిన ది గర్ల్ ఫ్రెండ్ సినిమా వరుసగా అవార్డ్స్ సొంతం చేసుకుంటోంది. ఇటీవలే ఈ సినిమాకు ఉత్తమ నటిగా రశ్మిక గద్దర్ అవార్డ్ సొంతం చేసుకుంది. ఇక తాజాగా శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఉగాది పురస్కారాల్లో ఈ సినిమాకు మూడు అవార్డ్స్ దక్కాయి. చెన్నైలో జరిగిన శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ 28వ ఉగాది పురస్కారాల్లో ఉత్తమ నటిగా రశ్మిక, ఉత్తమ విలన్‌గా దీక్షిత్ శెట్టికి అవార్డ్స్ దక్కాయి. ఉత్తమ రచన, దర్శకత్వం విభాగంలో బాపు రమణల పురస్కారం దర్శకుడు రాహుల్ రవీంద్రన్ గెల్చుకున్నారు. దీక్షిత్ శెట్టి, రాహుల్ రవీంద్రన్ ఈ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చేతుల మీదుగా అవార్డ్స్ స్వీకరించారు. ది గర్ల్ ఫ్రెండ్ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించారు. దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందించారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహించారు.



## హ్యాపీ రాజ్ ఫస్ట్ సింగిల్


స్టార్ కంపోజర్-హీరో జివి ప్రకాష్ కుమార్ అప్ కమింగ్ మూవీ హ్యాపీ రాజ్. హీరో- డైరెక్టర్ ప్రదీప్ రంగనాథన్ వద్ద సహాయ దర్శకుడిగా పని చేసిన మరియా రాజా ఎలాంచెజియన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. బియాండ్ పిక్చర్స్ బ్యానర్ పై జైవర్ధ నిర్మించారు. మ్యాడ్ ఫేం శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్ గా నటిచింది. మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్పీ ద్వారా మార్చి 27న తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ చిత్రం ఇప్పటికే పాజిటివ్ బజ్‌ను సృష్టిస్తోంది, ఇటివల విడుదలైన పోస్టర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ "అద్దిరా లెక్క" సాంగ్ రిలీజ్ చేశారు. సంగీత దర్శకుడు జస్టిన్ ప్రభాకరన్ అదిరిపోయే బీట్స్‌తో ఈ సాంగ్‌ని కంపోజ్ చేశారు. గాయకుడు గోవింద్ ప్రసాద్ ఎనర్జీతో పాడిన ఈ పాటకు రెహ్మాన్ రాసిన లిరిక్స్ మంచి వైబ్ తీసుకొచ్చాయి. ఈ సాంగ్‌లో జివి ప్రకాష్ కుమార్ చేసిన డ్యాన్స్ మూమెంట్స్ స్పెషల్ హైలైట్‌గా నిలిచాయి. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, స్టెప్స్ అన్నీ కలిసి సాంగ్‌ను మరింత ఎంటర్టైనింగ్‌గా మార్చాయి.



## యూత్ ట్రైలర్ రిలీజ్

కెన్ కరునాస్, అనిష్మ అనిల్ కుమార్, దేవదర్శిని చేతన్, సూరజ్ వెంజరముడు, ప్రియాన్షి యాదవ్, మీనాక్షి దినేష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తమిళ మూవీ యూత్. ఈ చిత్రాన్ని ఇదే పేరుతో ఈ2సీ బ్యానర్ పై తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు హౌస్ ఫుల్ వినీత్, సందీప్. ఈ చిత్రానికి కెన్ కరునాస్ అండ్ గ్యాంగ్ దర్శకత్వం వహించారు. ఈ నెల 26న యూత్ మూవీ తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. కమ్ విత్ యువర్ గ్యాంగ్, నోట్ - నో ఏజ్ లిమిట్ అనే స్లోగన్‌తో ఈ సినిమా ప్రమోషనల్ క్యాంపెయిన్ చేస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. యూత్ మూవీ ట్రైలర్ ఎలా ఉందో చూస్తే కాలేజ్ డేస్ లోని కలర్ ఫుల్ లైఫ్ అంతా ఈ ట్రైలర్ లో కనిపించింది. జూనియర్ ఇంటర్ లో చేరిన ప్రవీణ్ అండ్ గ్యాంగ్ చేసే హంగామా ప్రతి ఆడియెన్ ను తమ లైఫ్ మెమొరీస్ గుర్తుచేస్తుంది. ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ లో డ్యాన్సులు, కాలేజ్ లో చేరాక ప్రేమలు, సీనియర్స్ తో ఫైట్స్...ఇవన్నీ ట్రైలర్ తో ఎంతో ఎంటర్ టైనింగ్‌గా చూపించారు. మదర్ మేరీ జూనియర్ కాలేజ్ లో చదివే స్టూడెంట్ ప్రవీణ్. అతనిది మిడిల్ క్లాస్ ఫ్యామిలీ.






PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044